Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 59 పేజీలు 8 వెల : 5 బుధవారం 20 ఆగష్టు 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...



సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ఆకాంక్ష

గివ్ బ్యాక్ అన్నది సమాజ నినాదం కావాలి

ఎదిగిన వారు పేదలను పైకి తీసుకురావాలన్న కార్యక్రమం ఇది

మంగళగిరిలో పి-4 కార్యక్రమాన్నిప్రారంభించిన సీఎం చంద్రబాబు

# పేదరిక నిర్మూలనే పి-4 లక్ష్యం

అమరావతి: పేదరికాన్ని సమూలంగా, శాశ్వతంగా నిర్మూలించాలనే బలమైన లక్ష్యంతో పీ4 విధానానికి రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పీ4ను ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తొలిదశలో 15 లక్షల బంగారు కుటుంబాల ఎంపికపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. పీ4 (4) (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని మంగళగిరిలో చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభించారు. మార్గదర్శుల ఎంపికపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించారు. పీ4 సంబంధిత మార్గదర్శులతో ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రత్యేక భేటీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గివ్ బ్యాక్ అనేది మన సమాజ నినాదం కావాలని దిశానిర్దేశం చేశారు. సమాజం వల్ల పైకి వచ్చిన వారు తిరిగి సమాజానికి ఎంతో కొంత తిరిగి చేయాలని కోరారు. సంపద ప్రజలకు మెరుగైన జీవనం కలిగేలా ఉపయోగపడాలని సూచించారు.పీ4 చాలామంది జీవితాల్లో గొప్పమార్పు అవుతుందని ఉద్ఘాటించారు. ఇంటర్ పాస్ అయిన అమ్మాయికి రెండు నెలల్లో ట్రైనింగ్ ఇచ్చి నెలలో ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పించామని చెప్పుకొచ్చారు. ఆ అమ్మాయి భవిష్యత్తులో మార్గదర్శి కావాలని కోరుకుంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పీ4పై శక్తి ఉండే ప్రతి వ్యక్తి అండగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఉగాది రోజు పీ4 కార్యక్రమం గురించి మొదటిసారిగా చెప్పానని.. నేడు ప్రారంభించానని గుర్తుచేశారు. 13,40,600 బంగారు కుటు-ంబాలను ఇప్పుడు మార్గదర్శులు దత్తతు తీసుకొంటున్నారని తెలిపారు. పీ4లో 15 లక్షలు కుటు-ంబాలను టార్గెట్‌గా పెట్టు-కున్నామని... ఇది మానవతా ధృక్పథంతో చేసే స్వచ్ఛంద కార్యక్రమమని ఉద్ఘాటించారు. పీ4లో చేరాలని ఎవరినీ ఎలాంటి బలవంతం చేయడం లేదని... మీరు ఈ కార్యక్రమంలో పాల్గొంటే మీకు గొప్ప సంతృప్తి కలుగుతుందని చెప్పుకొచ్చారు. 250 కుటుంబాలను తానే దత్తతు తీసుకొని వారిని స్వయంగా మానిటర్ చేస్తున్నానని వివరించారు. ఇకపై ప్రభుత్వ పాలసీలు పేదలకు అనుకూలంగానే ఉంటాయని.. అదే సమయంలో సంపద సృష్టించాలని అన్నారు. ఏమాత్రం మనస్సున్నా పీ4 ఆచరణ సాధ్యమేనని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ అన్నారు. అప్పట్లో వెలుగు అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చాం.





# ఓర్వలేకే రాజధానిపై వైకాపా దుష్ప్రచారం

అమరావతి: ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైకాపా ఏపీ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అమరావతి ముంపునకు గురైందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని.. సొంత మీడియాలో విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. ప్రకాశం బ్యారేజ్‌లో ఒక్క గేటుకు చిన్న రిపేర్ వస్తే రాద్ధాంతం చేశారు. వైకాపా సొంత పత్రికలో రోజుకో నకిలీ వార్త రాస్తున్నారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సోషల్ మీడియా పోస్టులపై ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు చేసి నిజానిజాలు పరిశీలిస్తాం. అనంతరం బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. ఇలాంటి పోస్టులను అరికట్టేందుకు అవసరమైతే చట్టం తీసుకొచ్చేందుకు కూడా సిద్ధం. తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన శ్రీకాంత్ ఇప్పటికే నెల్లూరు జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. పెరోల్ ఇచ్చిన వారంలోపు రద్దు చేసి జైలుకు పంపాం. పెరోల్ ఎవరు ఇచ్చారనేదానిపై దర్యాప్తు చేపట్టాం.. చర్యలు తీసుకుంటాం. దీని వెనుక ఏం జరిగిందో.. ఎవరున్నారో పరిశీలిస్తున్నాం. మాజీ సీఎం జగన్ కొందరిని పెంచి పోషించారు. గతంలో ఉన్నట్లే ఇప్పుడు కూడా కొనసాగుతుందని అనుకోవద్దు. అసాంఘిక శక్తులు, ముఠాలు, రౌడీలు జాగ్రత్తగా ఉండాలి. ఇది వైకాపా ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వమని తెలుసుకోవాలి. అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో సీఎం చంద్రబాబుకు బాగా తెలుసు" అని హెూం మంత్రి అన్నారు.

**"అమరావతిపై వైకాపా అనుకూల మీడియా, సోషల్ మీడియాలో మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. ప్రజల్లో అభద్రతాభావం నింపుతున్నారు. రాజధానిగా అమరావతి కొనసాగాలని లక్షలాదిగా మహిళలు బయటకు వచ్చి పోరాడారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక్కో ఇటుకా పేర్చుకుంటూ సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారు. అది చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడేవారిపై రాజద్రోహం కింద కేసులు పెట్టాలి.**



# వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు

**మత్స్యకారులు వేటకు వెళ్లవద్దు**

**విశాఖ వాతావరణ కేంద్రం హెచ్చరిక**

విశాఖపట్నం: వాతావరణ పరిస్థితిపై విశాక తుపాను హెచ్చరిక కేంద్రం అధికారి కుమార్ కీలక సమాచారం ఇచ్చారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారిందని చెప్పారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. మత్స్యకారులు సముద్రంలో వేటకి వెళ్లొద్దని హితవు చెప్పారు.వాయుగుండం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని జగన్నాథ్ కుమార్ తెలిపారు పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. అన్ని పోర్టులలోనూ మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోందన్నారాయన. కోస్తా తీరం వెంబడి 45 నుంచి 55 కిలోమీటర్లు వేగంతో ఈదురు గాలులు వీస్తాయని.. మత్స్యకారులు వేటకు వెళ్లవొద్దని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. ఒరిస్సాలోని భవానీ పట్నానికి 90 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉందన్నారు. ఈ వాయుగుండం దక్షిణ ఒరిస్సా, దక్షిణం చత్తీస్‌ఘడ్ మీదుగా ప్రయాణించి అల్ప పీడనముగా బలహీనపడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని జగన్నాథ్ తెలిపారు.

# రాజమహేంద్రి వద్ద గోదావరి ఉరకలు



**పోటెత్తి ప్రవహిస్తున్న ఉపనదులు**

రాజమండ్రి: ఎగువ ప్రాంతాల్లో నుండి చేరుతోన్న వరదకు గోదావరి ఉప్పొంగుతోంది. రాజమహేంద్రవరం వద్ద నది ఉరకలేస్తుంది. ధవళేశ్వరం వద్ద 10.5 అడుగుల నీటి మట్టం నమోదైంది. దీంతో అధికారులు డెల్టా కాల్వలకు 2,100 క్యూసెక్కులు, సముద్రంలోకి 8.23 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మరోవైపు ... భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి పెరిగింది. అక్కడ నీటిమట్టం 37.3 అడుగులకు చేరింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1.45 లక్షల క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 2 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1091 అడుగులకు గానూ.. ప్రస్తుతం 1089 అడుగుల నీటిమట్టం ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 80.5 టీ-ఎంసీలకు గానూ.. ప్రస్తుతం 73.37 టీ-ఎంసీల నీరు ఉంది. ప్రధాన గేట్ల ద్వారా 1.73 లోల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. కోనసీమలో వశిష్ఠ, వైనతేయ, గౌతమి, వృద్ధ గౌతమి నదీపాయలు పోటెత్తి ప్రవహిస్తున్నాయి. బూరుగులంక, అరిగెలవారిపేట, ఉడుముడిలంక, జి.పెదపూడిలంక, పెదమల్లంక, ఆనగారిలంక, అయోధ్యలంక, మర్రిమూల ప్రజలు మర పడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి భారీగా ప్రవహిస్తోంది. స్పిల్‌వే ఎగువన 31.68 మీటర్లు, దిగువన 23.07 మీటర్ల నీటిమట్టం ఉంది. 48 రేడియల్ గేట్ల ద్వారా 7,92,679 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.




ఆపదలో ఉంటే శక్తి యాప్‌లో సహాయం కోరవచ్చు

మహిళలు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి

మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్. రాయపాటి శైలజ

# శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచం

విజయవాడశక్తి యాప్ మహిళలకు రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్. రాయపాటి శైలజ అన్నారు. విజయవాడ వన్ టౌన్ లోని కేబీఎన్ కళాశాలలో మంగళవారం 'మహిళల సంక్షేమం, భద్రత, రక్షణ మరియు సాధికారతపై జిల్లా స్థాయి అవగాహన సమావేశం' జరిగింది. ఎన్టీయార్ జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ మరియు సాధికారత సంస్థ, ఉమెన్స్ స్టడీ సెంటర్ - కేబీఎన్ కళాశాల సహకారంతో నిర్వహించిన అవగాహన సదస్సుకు రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాయపాటి శైలజ మాట్లాడుతూ మహిళలు ఎటువంటి ఆపదలో ఉన్నా శక్తి యాప్ లో సహాయం కోరవచ్చున్నారు. మహిళలు, బాలికలు శక్తి యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు. ఇటీ-వల సైబర్ నేరాలు అనే కొత్త ముప్పు పొంచి ఉందని, మహిళలు డిజిటల్ భద్రతా చైతన్యం పెంచుకోవాలన్నారు. అవసరమైన సమయంలో ప్రభుత్వ హెల్ప్ లైన్స్, చట్టపరమైన రక్షణను ఉపయోగించుకోవాలన్నారు. సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు జరుగుతున్నాయని, నకిలీ అకౌంట్లు- సృష్టించి అపవాదులు వేయడం, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు దుర్వినియోగం చేయడం వంటి పై అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలు ప్రత్యేక రక్షణ కోసం 181 హెల్ప్ లైన్ ద్వారా తక్షణ సహాయం పొందాలని డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. మహిళల భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చట్టాలు, కార్యక్రమాలు నిర్వహిస్తుందని డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. ఇప్పటికీ అక్కడక్కడ కొన్ని సంఘటనలు జరుగు తున్నాయని, వాటి నివారణకు క్షేత్రస్థాయి నుండి అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటు-న్నామని తెలిపారు.

# తెలంగాణ కోటా యూరియాను ఇవ్వండి




హైదరాబాద్‌తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా ఇవ్వకుండా కేంద్రం దోబూచులాడుతోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని బద్నాం చేసే ప్రయత్నం కేంద్రం ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాపై హైదరాబాద్‌లోని గాంధీ భవన్ వేదికగా టీ–పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్రం సవితి తల్లిలా వ్యవహరిస్తోందంటూ ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా కోసం తమ పార్టీ ఎంపీలు పార్లమెంట్ వద్ద ఆందోళన చేస్తున్నారన్నారు. పార్టీ ఎంపీల ఆందోళనకు ప్రియాంక గాంధీ కూడా మద్దతు పలికారని గుర్తు చేశారు. యూరియా కోసం రైతులు రహదారి పైకి వచ్చి ఆందోళన చేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా వాటా ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రానికి రావాల్సిన యూరియాను కేంద్రం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూరియా కోసం రైతులు ఆందోళన చేస్తుంటే బిజెపి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి బండి సంజయ్ కి ఇది మంచి పద్దతి కాదని సూచించారు. యూరియా కోసం సిఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ రాశారని తెలియజేశారు. బిజెపి, బిఆర్ఎస్ లోపాయపాకారి ఒప్పందంతో యూరియాను అడ్డుకుంటున్నాయని, కాంగ్రెస్ అభాసుపాలు చేయాలని బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

# రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జలకళ



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, కాలువులు పొంగిపోర్లుతున్నాయి. దీంతో ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. ఈ మేరకు పలు ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువ ప్రాంతాలకు నీటి విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాజెక్టుల వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. ఆ దృశ్యాన్ని చూడటానికి పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం,జూరాల, తుంగభద్రససింగూరు వంటి ప్రాజెక్టులకు ప్రజలు తరలివస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి నీటి విలువ వివరాలను తాజాగా అధికారులు వెల్లడించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 39 గేట్లు–ఎత్తివేసినట్లు– అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నుంచి దిగవ భాగానికి 1.51లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు– పేర్కొన్నారు. శ్రీశైలానికి 3.29 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని.. చెప్పారు. ఈ మేరకు శ్రీశైలంలో 10, సాగర్‌లో 26 గేట్లు–ఎత్తినట్లు– అధికారులు ప్రకటించారు. మంచిర్యాల ఎల్లంపల్లి ప్రాజెక్టు 35 గేట్లు– ఎత్తి, లక్షా 83 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేపినట్లు– పేర్కొన్నారు. అలాగే నిర్మల్, కడెం ప్రాజెక్టు 2 గేట్లు– ఎత్తి, 16 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. మహబూబ్ నగర్ పరిధిలోని జూరాల ప్రస్తుత నీటిమట్టం 317.370 మీటర్లకు చేరుకుందని చెప్పుకొచ్చారు. పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లుగా ఉందని పేర్కొన్నారు. దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు వరద తగ్గినట్లు– తెలిపారు. ఒక గేట్ ఎత్తి 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు–వెల్లడించారు. నల్లగొండ జిల్లాలోని మూసీ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతున్నట్లు– అధికారులు తెలిపారు. ఈ మేరకు 8 గేట్లు– ఎత్తి దిగువకు 10,279 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు–చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 642.79 అడుగులుగా ఉందని, ప్రస్తుతానికి 642.79 అడుగుల నీటిమట్టానికి చేరుకుందని చెప్పారు. అలాగే.. పులిచింతల ప్రాజెక్టుకు కూడా భారీగా వరద ప్రవాహం ఉందని పేర్కొన్నారు. 14 గేట్లు– ఎత్తి దిగువకు 4,18,092 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు– వివరించారు. పూర్తిస్థాయి నీటి మట్టం 175 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 167.485 అడుగులుగా ఉందని వెల్లడించారు. జిల్లాలోని మరో భారీ ప్రాజెక్టు అయిన నాగార్జున సాగర్‌కు భారీ వరద కొనసాగుతున్నట్లు– అధికారులు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో 26 గేట్లు– ఎత్తి దిగువకు 3,98,660 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు– వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామార్థం 312.0450 టీ–ఎంసీలుగా ఉంటే..ప్రస్తుతం 298.12 టీ–ఎంసీలకు చేరుకుందని స్పష్టం చేశారు. సంగారెడ్డి సింగూరు ప్రాజెక్టులోకి కూడా వరద కొనసాగుతుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 29.917 టీ–ఎంసీలుగా ఉంటే.. ప్రస్తుతం 19.534 టీ–ఎంసీలుగా నీటి నిల్వ ఉందని అధికారులు వెల్లడించారు. ఇకపోతే అధిక వర్షాల కారణంగా పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నుండి అధికంగా వరద నీరు రావటంతో ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో పెరిగింది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నుండి అధికంగా 1,73,578 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టుకు వచ్చిచేరుతుంది. కడెం ప్రాజెక్టు నుండి 11 వేల క్యూసెక్కుల వరద నీరు, వర్షం ద్వారా 71 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇన్ ఎ÷–లో 2,55,707 క్యూసెక్కులు కాగా అధికారులు 35 గేట్లు– తెరిచి 3,46,846 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో 16.7912 టీ–ఎంసీల నీరు నిల్వ ఉంది. గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్ ఇక నేరమే.. గేమింగ్ బిల్లుకు క్యాబినెట్ ఆమోదం!



దిల్లీ: ఆన్‌లైన్ బెట్టింగ్‌ను అరికట్టే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకురాబోతోంది. దీనికి ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది.బెట్టింగ్ యాప్స్ ఆగడాలు ఇటీవల కాలంలో పెచ్చరిల్లుతున్నాయి. ఈ యాప్స్‌కు బానిసలై కొందరు అప్పుల ఊబిలో చిక్కుకోగా.. మరికొందరు ప్రాణాలు తీసుకుంటున్నారు. పలువురు సినీ, క్రీడా ప్రముఖులు ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ యాప్స్‌పై నిషేధం ఉంది. అయినప్పటికీ నిఘా వ్యవస్థల కళ్లుగప్పి కొందరు వీటిని వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్స్‌పై చర్యలకు కేంద్రం సిద్ధమైనట్లు తెలుస్తోంది.

క్యాబినెట్ కీలక నిర్ణయాలు

రాజస్థాన్‌లోని కోటా– బుందిలో రూ.1507 కోట్లతో కొత్త విమానాశ్రయ నిర్మాణానికి ఆమోదం

రూ.8307.74 కోట్లతో హైబ్రిడ్ యాన్యుటీ మోడ్‌లో భువనేశ్వర్ బైపాస్ నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్

## భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి



భద్రాచలం: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాటు– ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీటి వల్ల భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. మంగళవారంఉదయానికి గోదావరి నీటిమట్టం 37 అడుగులకు చేరింది. స్నాన ఘట్టాల వద్ద చాలా మెట్లు–వరద నీటిలో మునిగాయి. కళ్యాణ కట్ట వరకు వరద నీరు చేరింది. దీంతో నదిలో స్నానాలు ఆచరించే భక్తులు లోపలికి వెళ్లొద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం, సీతమ్మ విగ్రహం వరద నీటిలో మునిగాయి.

# నగరంలో వరుస విద్యుత్ ప్రమాదాలు

### హైదరాబాద్‌లో మరో దుర్ఘటన

### వినాయక విగ్రహం తరలిస్తుండగా విద్యుత్ షాక్

### హైటెన్షన్ వైర్ తగలడంతో ఇద్దరు యువకుల దుర్మరణం



హైదరాబాద్: హైదరాబాద్ రామంతాపూర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకుల్లో విషాదం మరువకముందే బండ్లగూడలో మరో ఘటన చోటుచేసుకున్నది. వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తుండగా విద్యుత్ షాక్‌తో ఇద్దరు యువకులు మృతిచెందారు. కొందరు యువకులు భారీ వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో బండ్లగూడ వద్ద లంబోదరుడి విగ్రహానికి హై టెన్షన్ వైరు తరగలడంతో ట్రాక్టర్‌కు విద్యుత్ షాక్ తగిలింది. దీంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిని అఖిల్ అనే యువకుడిని దవాఖానకు తరలించారు. మృతులను టోని (21), వికాస్ (20)గా గుర్తించారు. కరెంటు షాక్‌తో ట్రాక్టర్ –టైర్లు పూర్తిగా కాలిపోయాయి. దీంతో క్రేన్ సహాయంతో వినాయక విగ్రహాన్ని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. రామంతాపూర్‌లోని గోఖలేనగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా రథంపై శ్రీకృష్ణుడి ఉరేగింపు కోసం ప్రత్యేక రథాన్ని తయారు చేశారు. ఆదివారం రాత్రి స్థానిక వీధుల్లో యాదవ సంఘం భవనం నుంచి శ్రీకృష్ణుడి ఉరేగింపు చేపట్టారు. ఓవైపు వర్షం పడుతుండగా మరోవైపు భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణుడి రథయాత్ర కొనసాగింది. ఉరేగింపు దాదాపు పూర్తయి తిరిగి రథాన్ని యాదవ సంఘ భవనం వద్ద పెట్టేందుకు వెళ్తుండగా రథాన్ని ముందుకు లాగుతున్న జీపు ఆగిపోయింది. మరో వంద అడుగుల దూరం ఉండటంతో చేతులతో తోస్తూ వెళ్లారు. మరో 50 అడుగుల దూరం ఉండగానే ఆకస్మాత్తుగా రథాన్ని లాగుతున్న వాళ్లు గట్టిగా అరుస్తూ కిందపడి పోయారు. అప్పటికే రథంపై ఉన్న వాళ్లు ఏం జరిగిందో అర్థం కాక పరుగులు పెట్టారు. వేలాడుతున్న విద్యుత్తు తీగ రథానికి తగిలి షాక్ కొట్టింది. దీంతో వెనుక నుంచి తోస్తున్న వాళ్లు 9 మంది అపస్మార స్థితిలో పడిపోయారు. వారిని రక్షించేందుకు స్థానికులు కొందరికి సీపీఆర్ కూడా చేసినా ఫలితం లేకుండాపోయింది.

ఐదుగురు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. మరో నలుగురిని చికిత్స కోసం వివిధ దవాఖానాలకు తరలించారు.

**కరెంట్ స్తంభాలకు వేలాడుతున్న కేబుళ్ల తొలగింపు**

హైదరాబాద్:నగరంలో రెండు రోజుల వ్యవధిలో వరస విద్యుత్ ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోవడంతో విద్యుత్ శాఖ అప్రమత్తం అయ్యింది. రామంతపూర్, పాతబస్తీలోని బండ్లగూడలో విద్యుత్ ప్రమాదాల

కారణంగా ఎనిమిది మంది మృతి చెందారు. ఈ నేపథ్యంలో విద్యుత్ అధికారులు నివారణ చర్యలు చేపట్టారు. విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ ఆదేశాల ప్రకారం.. మంగళవారం పీర్జాదిగూడ, మేడిపల్లి, బోడుప్పల్ తదితర ప్రాంతాల్లో పర్యటించిన విద్యుత్ శాఖ అధికారులు కరెంటు స్తంభాలకు ఏర్పాటు–చేసిన కేబుల్ వైర్లను, సెటప్ బాక్స్ లను తొలగించారు. వీటితోపాటు తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను సైతం తొలగిస్తున్నారు. విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా నివారించే చర్యల్లో భాగంగా కరెంటు– స్తంభాలకు ఏర్పాటు చేసిన కేబుల్ వైర్లను తొలగిస్తున్నామని డిఇ లింగయ్య గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ పర్యటనలో ఎడిఇ విజయ్ కుమార్ రెడ్డి, ఎఇ హరినాథ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండియా కూటమి పోటీ అభ్యర్థి



న్యూఢిల్లీ: ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్థిని పోటీకి నిలపాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ఈ మేరకు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన విశ్రాంత జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి పేరును ఇండియా కూటమి మంగళవారం ఖరారు చేసింది. జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి.. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పని చేశారు. 2007 నుంచి 2011 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విధులు నిర్వహించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా సైతం ఆయన పని చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. ఉప రాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని మోదీ ప్రభుత్వంలోని పలువురు కేంద్ర మంత్రులు పిలుపునివ్వగా, ఇండియా కూటమి నీళ్లు చల్లింది. ఆ క్రమంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును తెరపైకి తీసుకువచ్చింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో దక్షిణాదికి ప్రాతినిధ్యం కల్పిస్తున్నట్లు సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. ఇండియా కూటమి సైతం ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన వ్యక్తినే ఎంపిక చేయాలని భావించింది. అందులోభాగంగా తెలంగాణకు చెందిన జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును ఎవరూ ఊహించని విధంగా తెరపైకి తీసుకు వచ్చింది. మంగళవారం న్యూఢిల్లీలో ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాల పార్టీల నేతలు సమావేశమయ్యారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిలపాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు ఇండియా కూటమి నుంచి డీఎంకే ఎంపీ తిరుచ్చి శివను రంగంలోకి దింపుతారంటూ ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ అకస్మాతుగా రాజీనామా చేశారు. అనారోగ్య కారణంగానే తాను ఈ పదవి నుంచి తప్పుకుంటున్నట్లు– ఆయన ప్రకటించారు. కానీ ఆయనకు ఇంకా రెండేళ్లకు పైగా పదవి కాలం ఉన్నప్పటికీ ఎందుకు రాజీనామా చేశారంటూ మోదీ ప్రభుత్వంపై ఇండియా కూటమిలోని పలు రాజకీయ పార్టీల నేతలు విమర్శలు సంధించారు. ఇక జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేయడంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఇక ఎన్డీయే కూటమి అభ్యర్థిగా బరిలో దిగుతారంటూ.. పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. అయినా చివరకు ఆ పదవి ప్రస్తుత మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ వరించింది. దీంతో ఆయన ఉప రాష్ట్రపతి పదవికి నామినేషన్ దాఖలు చేయనున్నారు. అయితే ప్రభుత్వంలో అత్యున్నత స్థాయి పదవులకు వివిధ రాష్ట్రాల గవర్నర్లను ఎన్డీయే ఎంపిక చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాష్ట్రపతిగా ద్రౌపది ముర్మతోపాటు– ఇటీవల ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీప్ దన్‌ఖన్ సైతం ఈ పదవి చేపట్టేముందు గవర్నర్‌గా విధులు నిర్వహించిన సంగతి తెలిసిందే. అలాగే సీపీ రాధాకృష్ణను సైతం మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఈ క్రమంలో దక్షిణ్యాదికే చెందిన మాజీ సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడం ద్వారా ఇండియా కూటమి అధికారెన్‌డిఎకు షాక్ ఇచ్చింది.

# కేంద్రం యూరియా రాజకీయం !




యూరియా కొరత,సరఫరాపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. బిజెపినేతలు కూడా సమస్యను పరిష్కరించేందుకు సాయం చేయకుండా ఎదురుదాడి చేస్తున్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు పొలాలు వదిలి క్యూలో నిలబడి పోరాటం చేస్తున్నారు. చాలాకాలం తరవాత మళ్లీ యూరియా కోసం క్యూలు కడుతున్నారు. ఇది స్థానిక బిజెపి నేతలకు కనిపించక పోవడం దారుణం. సమస్యలను తెలుసుకుని వారధిగా నిలవాల్సిన స్థానిక బిజెపి నేతలు రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.వీరు ప్రజలకోసం పాలిస్తున్నారా లేక,విపక్ష పార్టీలను వేధించేందుకు పాలిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంట్ వేదికగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోక పోవడం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగానే చూడాలి.

యూరియా కోసం పార్లమెంట్ ఎదుట రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోని కేంద్రం తీరు క్షంతవ్యం కాదు. ఇది రైతులను మోసించడమే తప్ప మరోటి కాదు. వ్యవసాయరంగంపై సరైన అవగాహన లేని పాలకుల తీరుకారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా ఎంత ఇచ్చాం..ఎంత అవసరం అన్నది కూడా తెలియకుండా విమర్శలతో కాలం గడిపితే నష్టపోయేది రైతులే అని తెలుసుకోవాలి. రైతులకు అసవరమైన ఎరువులు,పురుగుమందులు, విత్తనాల కోసం రోడ్డెక్కకుండా చూడడం ప్రథమం. ఇవి కూడా చేయకుండా కల్లబొల్లి కబుర్లతో కాలం గడిపస్తున్నారు. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాల ఎరువుల కేటాయింపులకు కోతలు విధించిందని ఆరోపిస్తున్నారు. ఏటేటా ఐదు నుంచి పది శాతం ఎరువుల వినియోగం పెరుగుతున్నది. దీనిని తగ్గించడానికి ముందు కార్యాచరణ అవసరం. రైతుల్లో చైతన్యం తీసుకుని రావాలి. అలాగే రైతులకు అవసరమైన సేంద్రియ ఎరువులను సిద్ధం చేయాలి. అలాగే సేంద్రియ ఎరువుల ఉత్పత్తిని పెద్ద ఎత్తున చేపట్టాలి. ఇవేవీ చేయకుండా యూరియా కోటాను ఈ మేరకు కుదించడం సరికాదు. కేంద్రం కేటాయింపులు పెంచాల్సిందిపోయి కుదించడటం సేద్యాన్ని, రైతులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడమే కాగలదు. ఖరీప్ రైతుకు అదనకు అవసరమైన యూరియా పుట్టని దుస్థితి దాపురించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణం. మరోవైపు ఎరువులపై రైతులకు ఇచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులను తగ్గిస్తూ వస్తోంది. పర్యావరణం, ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమే. ఇందుకు ఎరువుల వాడకాన్ని తగ్గించాలి. కానీ అందుకు తగినకార్యాచర ఒకటి తయారు కావాలి. రైతులకు సేంద్రియ ఎరువులు అందుబాటులోకి తీసుకుని రావాలి. ఇవేవి చేయకుండా అమ్మకాలపై ఆంక్షలు పెట్టడం సరికాదు. గతేడాది పదిశాతం కేటాయింపులు తగ్గించిందని ఎపి రైతులు వాపోతున్నారు. ఆంధ్రా రాష్ట్రంలో నిరుడు 39 లక్షల టన్నుల అమ్మకాలు జరగ్గా 35 లక్షల టన్నులకు ఈ ఏడాది కేటాయింపులు కుదించబడ్డాయి. నాలుగు లక్షల టన్నులు తగ్గిపోయాయి. కేంద్రం ఎరువుల కేటాయింపులను తగ్గిస్తే మారు మాట్లాడకుండా కూటమి నేతలు భారాన్ని రైతులపైకి నెట్టేసారు. కేంద్ర మంత్రులు, ఎన్‌డిఎ ఎంపిలు ప్రధాని మోడీని మాటమాత్రం అడగడం లేదు. వ్యవసాయ రాష్ట్రాలైన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌కు, ఇక్కడి రైతాంగానికి మోడీ ప్రభుత్వం అన్యాయం తలపెట్టినా కూటమి నేతలు, బిజెపి నేతలు, కేంద్రమంత్రులు చోద్యంచూస్తున్నారు. 2024 ఖరీఫ్‌లో ఎ.పి. యూరియా వినియోగం 6.32 లక్షల టన్నులు కాగా 2025లో 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గింది. నెలనెలా కేటాయింపులు, వచ్చినది చూస్తే కోత ఇంకా ఎక్కువే.ఉదాహరణకు జులైలో 3.05 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 2.85 లక్షల టన్నులే వచ్చాయి. ఈ కోతలు ఒక వైపు కొనసాగుతుండగా, గతేడాది ఖరీఫ్‌లో ఎప్పటి కంటే నైరుతి రుతుపవనాలు ఈ మారు మే 26న రాష్ట్రంలోకి ప్రవేశించడంతో సీజన్ నెల రోజులు ముందుకొచ్చింది. రాయలసీమ, మరికొన్ని ప్రాంతాల్లో రైతులు ముందస్తుగా పంటలు సాగు చేయడంతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ వచ్చింది. ధరలు, తెగుళ్లు, నీటి సదుపాయం ఇత్యాది కారణాలతో రైతులు పంటలను మారుస్తున్నారు. యూరియా డిమాండ్‌కు పంటల సరళిలో చోటు– చేసుకున్న మార్పులు కొంత వరకు కారణం. కేంద్రం కోతలను మేనేజ్ చేసే పనిలో వ్యవసాయశాఖ తలమునకలై ఈ పరిస్థితులను అంచనా వేయలేకపోయింది. ఇవన్నీ కలిసి ఖరీఫ్ రైతును ఎరువుల కోసం రోడ్డెక్కేలా చేన్నాయి. ఎరువులు అందుబాటులో ఉన్నాయని కొరత లేదని ప్రభుత్వం ఎంతగా మభ్యపెట్టాలని ప్రయత్నించినా ఆ ప్రచారంలో నిజం లేదనడానికి పెద్ద పెద్ద క్యూలైన్లలో గంటల కొలది పడిగాపులు పడుతున్న అన్నదాత అవస్థలు కళ్లకుకడుతున్నాయి. సగం జిల్లాల్లో యూరియా, డిఎపి లభ్యత అవసరం కంటే తక్కువగా ఉందని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వ లెక్కల్లో పొంతన లేకుండా మాట్లాడుతోంది. మార్క్‌ఫెడ్ వద్ద బఫర్ స్టాక్ అంటున్నా ఎటు తరలుతున్నాయో తెలీదు. ఇదే అదనుగా ప్రైవేటు డీలర్లు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారు. వేరే ఎరువుకు లింక్ పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వమే పెద్ద ఎత్తున నానో ఎరువులను అంటగట్టడంతో వాటిని వదిలించు కునేందుకు తంటాలు పడుతున్నారు. క్షణాల్లో సమాచారం అందించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాట్సాప్, రియల్ –టైం గవర్నెన్స్‌లు, డాష్ బోర్డులు రైతుల యూరియా కష్టాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నాయో ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికే తెలియాలి. రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయశాఖతో పని చేయించాలి. తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు ఎంపిలు ఆరోపించారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ– ఛైర్మన్ క్రితీ ఆజాద్‌ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు– చెప్పారు.కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు ఆరోపించారు.

# అధిక ధరలకు ఎరువులు అమ్మకాలు జరిపితే లైసెన్సు రద్దు చేస్తాం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



పత్తికొండ ఆగస్టు 19 మంగళవారం మండలంలో ఎరువులు విత్తనాలు పురుగుమందుల అమ్మాయి షాపులను తనిఖీ చేయడం జరిగింది. రైతులు ఎరువులు పురుగుమందులు కొనుగోలు చేసినప్పుడు బిల్లులు తప్పకుండా తీసుకోవాలి ఒకవేళ ఎవరైనా బిల్లు ఇవ్వకుండా ఎరువులను అధిక ధరలకు అమ్మిన రైతుకు కావలసిన ఎరువు కొనుగోలు చేసినప్పుడు మిగతా ఎరువులను ఏవైనా లింకు పెట్టి అమ్మిన అనుమతులు లేని ఎరువులు అమ్మకాలు జరిపిన మా దృష్టికి తీసుకువస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాము అలాగే రైతులకి అమ్మకాలు జరిపేటప్పుడు రైతులకు కావలసినటువంటి ఎరువులను పురుగుమందులను విత్తనాలను మాత్రమే ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ అమ్మ రాదు రైతులకి ఎరువులు అమ్మకాలు జరిపేటప్పుడు బిల్లు చెల్లించకుండా కొటేషన్ కాగితంపై బిల్లు వేసి ఇస్తున్నారని మా దృష్టికి వచ్చింది దీనిపై ఈరోజు శ్రీ మురళి ఫర్టిలైజర్ మరియు శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ శ్రీ శరణ్య ఫర్టిలైజర్స్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం జరిగినది తనిఖీలో భాగంగా వాళ్ళ యొక్క బిల్లులను స్టాకు రిజిస్టర్ లను మరియు భౌతికంగా గోడౌన్ లో ఉన్నటువంటి ఎరువులను తనిఖీ చేయడం జరిగినది దీనిపై కచ్చితంగా అమ్మకాలు జరిపేటువంటి స్టాక్ రిజిస్టర్ లను బిల్లులను ఎప్పటికప్పుడు అప్డేటెడ్ గా ఉంచుకోవాలి అని మోహన విజయకుమార్ సహాయ సంచాలకులు పత్తికొండ ఆదేశించారు ఎవరు కూడా అనుమతులు లేని ఎరువులు పురుగుమందులు అమ్మకాలు జరిపితే వారిపై ఖచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుని వాళ్ళ యొక్క లైసెన్సులను రద్దు చేస్తాం అని తీవ్రంగా డీలర్లకు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి %A% వెంకటరాముడు మరియు ఏఈఓ రియాజ్ భాష తదితరులు పాల్గొన్నారు

# RTC బస్సులో మంటలు.. తప్పిన ప్రమాదం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



గోనెగండ్ల ఆగస్టు 19 మంగళవారం సమీపంలో ఆదోని నుంచి కర్నూలుకు ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్ బయల్దేరింది. మార్గమధ్యలో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ బస్ ఆపి ప్రయాణికులను అప్రమత్తం చేశారు. వెంటనే అందరూ దిగిపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. స్థానిక యువకులు స్పందించి నీళ్లు చల్లి మంటలను అదుపు చేశారు

# పత్తికొండ నియోజకవర్గం పట్టణానికి చెందిన

### ఎరుకల వెంకటపతిగారిని ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహామండలి సభ్యులుగా నియమించినరు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతిని**



ధ పత్తికొండ ఆగస్టు 19 మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి కూటమి ప్రభుత్వానికి మా ఎరుకల గిరిజన జాతి ప్రజల తరఫున మరియు ఆంధ్రప్రదేశ్ ఎరుకల సేవా సంఘం తరఫున హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాముఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎరుకల సేవా రాష్ట్ర జాయింట్ సెక్రటరీవై.పి.శివసూర్యనారాయణగిరిజన సామాజిక వర్గానికి సంబంధించిన 33 తెగలు ఉండగా ఎరుకల గిరిజన సామాజిక వర్గానికి చెందిన ఎరుకల వెంకటపతిని ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సభ్యులుగా ఎన్నుకోవడం నాకు తెలిసి రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిసారి అతి సామాన్యమైన ఎరుకల వెంకటపతిని ఎన్నుకోవడం మా ఎరుకుల గిరిజనులకు ఎంతో ఆనందం ఇది పదవి కాదు మా ఎరుకల గిరిజనులకు దక్కిన ఆత్మగౌరవంగా భావిస్తున్నాం ఈ సందర్భంగా ఎరుకల వెంకటపతికి 24- 8-2025 తారికున కర్నూలు నగరం నందు గిరిజన భవనంలో సన్మాన సభను నేషనల్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అన్ని గిరిజన సంఘాల నాయకులు అన్ని గిరిజన జాత ప్రజలు ఎరుకల గిరిజన జాతి ప్రజలు అట్టడుగు జాతి బిడ్డను గౌరవించుకుందాం అని నిర్ణయించడం జరిగిందిఈ కార్యక్రమంలోఎరుకలరాము, ఎరుకలశేఖర్, ఎరుకలగౌరీశంకర్, ఎరుకల సుంకన్న, ఎరుకల మారెన్న తదితరులు పాల్గొన్నారుఆంధ్రప్రదేశ్ ఎరుకల సేవా సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీవై.పి.శివసూర్యనారాయణ

# వినాయక మండలి కమిటీ సభ్యులతో సమావేశం

## వినాయక చవితి నిమజ్జనం రూట్ మ్యాప్ పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**





ఎమ్మిగనూరులో ఆగస్టు 19 మంగళవారం గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఎమ్మిగనూరులో వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే ఘాట్ ను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఘాట్ వద్ద లైటింగ్స్, క్రేన్లు తదితర ఏర్పాట్లను పరిశీలించారు.వినాయక చవితి ఉత్సవాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. నిమజ్జనం సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను సూచించారు. వేడుకల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుమ తులపై చర్చించారు. ఎలాంటి ఘర్షణలకు తావివ్వకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. శాంతియూ తంగా వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని గణశ్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. గణేశ్ చతుర్ధి వేడుకల్లో జిల్లాలోనే ఎమ్మిగనూరు మొదటిస్థానంలో ఉండాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు అలాగే కార్య క్రమంలో పోలీసులు, అగ్నిమాపకదళ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో విద్యార్ధులకు :హెచ్ ఐ వి పై అవగాహన కార్యక్రమం



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఆగస్టు 19 :**

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం నంద్యాల జిల్లా , నందికొట్కూరు మండలంలో గాంధీ గవర్నమెంట్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు అవగాహన కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా డాక్టర్.అన్వర్ హుస్సేన్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ హెచ్.ఐ.వి అంటే ఏమిటి ? ఎలా వ్యాపిస్తుంది? ఏ విధంగా ఉంటే వ్యాపించదు, ఒక వేళ వస్తే ఏ విధమైన జాగ్రతలు తీసుకోవాలి అదే విధం గా హెచ్ ఐ వి సోకిన వారి పట్ల వివక్షత చూపకుండా ఉండాలి అని అదే విధంగా డ్రగ్స్ మరియు నైతిక విలువలు మీద అవగాహన కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ వి. నరసింహుడు , ప్రధాన ఉపాధ్యాయురాలు పి. సత్తుషమ్మ మరియు ఓ ర్ డబ్లు స్ సరోజమ్మ, మేరీ మరియు పద్మావతి తదితరులు పాల్గొనటం జరిగింది.


# అర్హులైన పెన్షన్ దారులను కోత పెడితే సహించం సిపిఎం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



. ఎమ్మిగనూరు ఆగస్టు 19 మంగళవారం పట్టణంలో సదరన్ క్యాంప్ పేరుతో బడుగు బలహీన వర్గాల పేద ప్రజలు వికలాంగులు మానసిక వికలాంగులు అర్హులైన వారిని తొలగింపులు చేస్తే సిపిఎం పార్టీ సహించబోదని సిపిఎం పార్టీ పట్టణ నాయకులు బి రాముడు కె కృష్ణ జి ఉస్మానువలి తెలిపారు ఈ సందర్భంగా సదరన్ క్యాంప్ పేరుతో ఏరియా ఆసుపత్రి నందు అర్హులైన అన్ని రకాల పెన్షన్ దారులను తనిఖీ పేరుతో రద్దు చేయడం సరైనది కాదని కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని పేదల ప్రభుత్వమని ప్రచారం చేస్తున్న పాలకులు క్షేత్రస్థాయిలో అర్హులైన వారిని పెన్షన్లను తొలగింపులు లేఖలు పంపడం సరైనది కాదన్నారు టిడిపి ప్రభుత్వం ఎన్నికల ముందు 50 సంవత్సరములు ఉన్నవారందరికీ పెన్షన్లు ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చారు ఈ హామీని అమలు చేయకుండా పాత పెన్షన్లను కేవలం పెన్షన్ల పై ఆధారపడి మానసిక వికలాంగులు అన్ని రకాల వికలాంగులు వీరిపై కక్షపూరిత పెన్షన్లను తొలగించడానికి ప్రభుత్వము ప్రయత్నాలను విరమించుకోవాలని సిపిఎం నాయకులు కోరారు అర్హులైన పెన్షన్ దారులను కోత పెడితే పెన్షన్ దారులతో మున్సిపల్ ఆఫీసును ముట్టడి చేస్తామని తెలిపారు ప్రభుత్వం ముందు ఉన్న ఇచ్చిన హామీలను 50 సంవత్సరాలు ఉన్నవారికి 60 సంవత్సరాలు ఉన్నవారికి ఒంటరి మహిళలకు 50 ఏళ్లు పూర్తయిన చేనేత కార్మికులకు వీరికి పెన్షన్లు ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు తక్షణమే తనిఖీ పేరుతో సదరం పేరుతో పెన్షన్లు కోతను ఆపాలని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు పెన్షన్ దారుల మానసిక వికలాంగులను సిపిఎం నాయకులు పరామర్శించడం జరిగింది

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ : ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఆగస్టు 19:**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నందికొట్కూరు నియోజకవర్గం లోని నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామానికి చెందిన మైల శ్రీరాములు కి (డెత్) 1,97065/-రూపాయలకు సంబంధించిన చెక్కును నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,సున్నంపల్లి శ్రీనివాసులు,రామలింగం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# రక్షణకు, మర్యాదకు కట్టుబడినా కూటమి ప్రభుత్వం






## మహిళలు, పిల్లల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత. ఆధునిక వసతులతో అంగన్వాడీలను అభివృద్ధి చేస్తున్నాం. మంత్రి గుమ్మడి సంధ్యరాణి

**నంద్యాల ఉత్తేజిత ప్రతినిధి ఆగస్టు 19:**

నంద్యాల జిల్లాలో మహిళా, శిశు సంక్షేమ శాఖలు మరియు గిరిజన సంక్షేమ శాఖ కమిటీలు చేపట్టిన కార్యక్రమాలపై మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సమీక్ష సమావేశంలో మహిళ రక్షణకు మర్యాదకు కట్టుబడి కూటమి ప్రభుత్వం చర్యలు సమీక్ష నిర్వహించి పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 6 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో 1663 అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తుండగా, వీటిలో 1620 ప్రధాన, 43 మినీ అంగన్వాడీలు ఉన్నాయి. 2 వర్కర్లు, 2 మినీ వర్కర్లు, 40 హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిని తక్షణమే భర్తీ చేయాలన్నారు.బాలసంజీవని పోషణ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయి. గర్భిణీలు, బాలింతలు, 6 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లలకు ఉచితంగా గుడ్లు, పాలు, మల్టిగ్రేన్ పిండి తదితర పోషకాహారం అందిస్తున్నారు. పథకాల ద్వారా లక్షలాది మంది లబ్ధిదారులు ఉపయోగం పొందారు.గత ఆరో నెలల్లో పిల్లల్లో పోషక లోపాలు తగ్గాయని మంత్రి తెలిపారు. అంగన్వాడీ వర్కర్లు, ఆరోగ్య సిబ్బందిని అభినందించారు.జిల్లాలోని 101 సాక్షం అంగన్వాడీల్లో ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. (పోషణ వటికాలు, వాటర్ ఫిల్టర్లు, ఎల్ఈడి స్క్రీన్లు).2024లో ఏర్పడిన శిశు సంరక్షణ యూనిట్ ద్వారా ఈ ఏడాది 157 మంది పిల్లలు రక్షించబడ్డారు, బాల్య వివాహాలు, పి ఓ సి ఎస్ ఓ , బాల కార్మికత కేసుల్లో చర్యలు తీసుకున్నామని వివరించారు.

సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా బాధిత మహిళలకు న్యాయ, వైద్య, కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నారు. త్వరలో స్వంత భవన నిర్మాణం ప్రారంభమవుతుంది.“మహిళలు, పిల్లల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత. ఆధునిక వసతులతో అంగన్వాడీలను అభివృద్ధి చేస్తున్నాం. మహిళల రక్షణకు, మర్యాదకు కట్టుబడి పని చేస్తున్నాం”%-% మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కలెక్టర్ కుమారి గణీయ, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, సంబంధిత జిల్లా శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి శ్రీ వేంకటేశ్వర ఆలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం





**తిరుమల ,ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 19**

అమరావతి ( వేంకటపాలెం) శ్రీ వేంకటేశ్వరసస్వామి ఆలయంలో మంగళవారం పవిత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం యాగశాలలో పంచగవ్యారాధన, అకల్మష హెూమం, వాస్తు పూజ, వాస్తు హెూమం నిర్వహించారు. అనంతరం స్నపన తిరుమంజనం జరిగింది. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంలతో స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు విశేషంగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పవిత్ర ప్రతిష్ట, అధివాసం, సర్వదైవత్య హెూమం చేపడుతారు. ఆగష్టు 20న ఉదయం పుణ్యాహవాచనం, కుంభ ఆరాధన, ప్రధాన హెూమములు, స్నపన తిరుమంజనం, పవిత్రాభిమంత్రణ, పవిత్ర సమర్పణము, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, మహా శాంతి హెూమం, తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఆగష్టు 21వ తేదీన ఉదయం పుణ్యాహవచనం, యాగశాల వైదిక కార్యక్రమములు, స్నపన తిరుమంజనం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, కుంభ ప్రదక్షిణ,

కుంభ సమర్పణం, విశేష ఆరాధన, ఆచార్య, ఆగమ సలహాదారు, ఋత్విక్కులకు బహుమానం, యాజమాన ఆశీర్వాచనం చేపడుతారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీ మల్లికార్జున, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీ రామకృష్ణ, శ్రీ సందీప్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# స్వర్ణరథోత్సవం

**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి)**



ఆగస్టు 19వ తేదీన శ్రీశైల మహా క్షేత్రంలో ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించబడింది. వర్ష సూచన కారణంగా ఆలయ ముందుభాగాన గంగాధర మండపం చుట్టూ ఈ రథోత్సవం జరిపించబడింది.కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా ఈ రోజు వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించబడింది.ఈ స్వర్ణరథోత్సవంలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. తరువాత రథోత్సవం జరిపించబడింది.సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, డోలు వాయిద్యం మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.

ఈనాటి ఉత్సవంలో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి యం. హరిదాసు, అర్చకస్వాములు, వేదపండితులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్ కు నేడే ఆఖరి తేదీ: ఏ.ఓ మల్లేష్ కుమార్

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఆగస్టు 19**



అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులై ఉండి బ్యాంకు ఖాతాకు డబ్బు జామ కాని రైతులకు గ్రీవెన్స్ రూపంలో దరఖాస్తు ఇవ్వడానికి బుధవారం ఆఖరి తేదీ అని సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ తెలిపారు. మంగళవారం సి.బెళగల్ రైతు సేవా కేంద్రం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ కుమార్ మాట్లాడుతూ బరువు నేలల్లో విత్తిన ప్రతి పంటకు అధిక వర్షాలకు లోనైతే వెంటనే నీటి కాలువల ద్వారా నీటిని బయటకు తీసి వీలైనంత త్వరగా ఎడ సేద్యం చేసి భూమి ఆరేటట్లు చేసుకొవాలని తెలిపారు.ఎకరానికి 30 కిలోల యూరియా,15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను అదనంగా వాడుకోవాలని

తెలిపారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు నది తీర ప్రాంతాలలోని పంటలు ఏమైనా దెబ్బతిన్న యెడల వారు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రం ఇన్చార్జిలను సంప్రదించవలసిందిగా రైతులకు తెలిపారు. అనంతరం అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులై ఉండి బ్యాంకు ఖాతాకు డబ్బులు జమకాన్ని రైతులు తమ గ్రామంలోని రైతు సేవ కేంద్రం ఇన్చార్జిలను సంప్రదించి గ్రీవెన్స్ రూపంలో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుకి బుధవారం చివరిరోజని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలోని పత్తి పంటలను పరిశీలించారు. వ్యవసాయ అధికారి వెంట విఏఎ హిమబిందు, విహెచ్ఎ అంజలి, ఎంపీఈఓ వెంకటేశ్వర్లు, రైతులు ఉన్నారు.

# వినాయక ఉత్సవాల్లో డీజే లకు అనుమతి లేదు

**బేతంచెర్ల :ఉత్తేజిత ప్రతినిధి:**



వినాయక చవితి పండగ పురస్కరించుకొని నిమజ్జనం రోజున ఊరేగింపులో డీజే లకు అనుమతి లేదని తాసిల్దార్ నాగమణి,సీఐ వెంకటేశ్వరరావు,అన్నారు.మంగళవారం పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ హరి ప్రసాద్,ఆధ్వర్యంలో ఆయా శాఖల అధికారుల తో సమావేశంని ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో గణేష్ ఉత్సవ మండలి అధ్యక్షులు గౌరు హుస్సేన్ రెడ్డి,మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులతో వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుతామని అన్నారు.ఉత్సవాల్లో డీజే లకు అనుమతులు లేవని కావున ఆయా మండపాల కమిటీ సభ్యులు గమనించాలని అన్నారు సాంస్కృతకంగా సాంప్రదాయంగా ఉత్సవాలను జరుపుకోవాలని అన్నారు ముఖ్యంగా ఆయా శాఖల అధికారులు మండల కమిటీ సభ్యులకు సహకరించాలని అన్నారు తాసిల్దార్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ఏకైక పండుగ వినాయక చవితి అని కావున సాంప్రదాయ రీతిలో అందరూ కలిసి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. సిఐ మాట్లాడుతూ ఎటువంటి పరిస్థితులలో డీజే లకు పర్మిషన్ ఉండదని ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా సభ్యులు

పోలీసులకు సహకరించాలని కోరారు విద్యుత్తు ఏడి మధుసూదన్ రెడ్డి,మాట్లాడుతూ మండపాల వద్ద అలంకరణను విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలని విద్యుత్తు వైర్లు ఎక్కడైనా సమస్య ఉంటే విద్యుత్ అధికారులకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి మల్లికార్జున,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తిరుమలలో భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు నీటి నిల్వలు

**- అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి**

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 19.**



తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఈ ఏడాది సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో, తిరుమలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీటి నిల్వలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని టిటిడి అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. తిరుమల గోకులం విశ్రాంతి భవనంలో అదనపు ఈవో తిరుమల, తిరుపతి ప్రాంతాలలోని అన్ని డ్యాములలో నీటి లభ్యత, వినియోగంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.సమీక్షలో భాగంగా అదనపు ఈవో మాట్లాడుతూ, తిరుమలలోని డ్యాముల దృఢత్వంపై సమగ్ర నివేదిక అందించాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత నీటి నిల్వలు 2025 డిసెంబర్ వరకు భక్తుల అవసరాలకు సరిపోతాయన్నారు. రాబోయే కార్తీక మాసంలో వర్షపాతం ఆధారంగా భవిష్యత్ అవసరాలకు సరిపడే విధంగా నీటిని వినియోగించుకునేందుకు ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. తిరుమలలో గోగర్భం, కుమారధార, పసుపుధార, పాపవినసనం, ఆకాశగంగ, తిరుపతిలోని కళ్యాణి డ్యామ్ లలో ప్రస్తుతం భక్తుల అవసరాలకు తగిన నీటి నిల్వలు ఉన్నాయన్నారుభవిష్యత్తులో నీటి నిల్వ సామర్థ్యం పెంచుకోవడానికి అవకాశాలను పరిశీలించాలన్నారు. గత 5 నుండి 10 సంవత్సరాల వరకు నీటి లభ్యత, వర్షపాతం, వినియోగం, వృథా విడుదలపై నిపుణులచే సమగ్ర ఆడిట్ నిర్వహించాలన్నారు. నీటిని ప్రణాళికబద్ధంగా వినియోగించుకుంటే, నిరంతర సరఫరా సాధ్యమని చెప్పారు. తిరుమలలోని వాణిజ్య సంస్థల నీటి బకాయిలను సకాలంలో వసూలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో వాటర్ వర్క్స్ ఈ ఈ శ్రీ సుధాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్సిపి చేస్తున్న తప్పుడు ప్రచారం మానుకోవాలి -

**-జి.నాగముని(టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి).**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఆగస్టు 19 :**



కర్నూలు పట్టణంలోని, జిల్లా బార్ అసోసియేషన్ కార్యాలయం దగ్గర ఏపీ టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి %ఽ% న్యాయవాది- జి.నాగముని, జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్- హరినాథ్ చౌదరి, మోహన్ బాబు, బడే సాహెబ్, శేషన్న, మదీష్, శంకర్ సింగ్, మరికొంతమంది న్యాయవాదులు కలిసి ప్రెస్ మీట్ ఇవ్వడం జరిగింది.ఈసందర్భంగా ఏర్పాటుచేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి , ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ , న్యాయవాది-జి.నాగ ముని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, అదేవిధంగా విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సూపర్ సిక్స్ అనే హామీలు ఎలక్షన్ ముందు హామీ ఇవ్వడం జరిగినదనీ, ఆ విధంగానే సూపర్ సిక్స్ పథకాలు అన్ని విధాలుగా రాష్ట్రంలో అమలు పరచడమైనదన్నారు. అభివృద్ధిని చూసి వైసిపి నాయకులు ఓర్చలేక, జీర్ణించుకోలేక అబద్ధపు మాటలు వారి సొంత మీడియాలో అపద్ధ ప్రచారం చేస్తున్నారన్నారు. ఇకనైనా మానుకోవాలని మేము ఈరోజు తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులుగా ఖండిస్తున్నాం అన్నారు. హామీలు కూడా ఈరోజు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు.నాయి బ్రాహ్మణ కటింగ్ షాపులకు విద్యుత్తు రాయితీ, చేనేత అన్నలకు 20,000/- ఆర్థిక సహాయం, అదేవిధంగా వివిధ వర్గాలకు, కులవృత్తులకు కరెంటు రాయితీ ఇవ్వడం జరిగిందన్నారు. భారతదేశంలో పెట్టుబడిదారులు ప్రపంచంలోని అన్ని కంపెనీల పెట్టుబడిదారులు అందరూ ఇప్పుడు అమరావతి రాజధానిలో పెడుతున్నారు.ఆ విధంగా అమరావతిలో పెట్టుబడులు పెట్టడం వల్ల, రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వస్తుందనీ, ఆ విధంగా సంపదను

సృష్టిస్తున్న గొప్ప ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అదేవిధంగా ఈ రాష్ట్రానికి పేదరికం లేకుండా ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మరొకసారి మేము ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. వైసిపి అల్లరిమూకలను హెచ్చరిస్తున్నాం అన్నారు. ఇకనైనా అబద్దాలు మానుకొని కూటమి ప్రభుత్వం పథకాలను ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలకు అందిస్తూ, అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ, కూటమీ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.

## డ్రైనేజీ కాలువలపై ఉన్న ర్యాంపులు తొలగించి శుభ్రం చేయండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి,ఆగస్టు 19.**

నగరంలోని పలు ప్రాంతాల్లో ఇండ్లు, దుకాణాల ముందు డ్రెయినేజీ కాలువలపై నిర్మించిన ర్యాంపులు, మెట్లు తొలగించి కాలువలు శుభ్రం చేయించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చిన వినతుల మేరకు 32, 36 వార్డుల్లో కే.కె.లేఔట్, దొడ్డాపురం స్ట్రీట్, గిరిధర్ దాస్ లేన్, యాదవ వీధి, నిమ్మకాయల వీధి తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్లు కుడితి సుబ్రమణ్యం, శైలజ, అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పలువురు కాలువలపై మెట్లు, ర్యాంపులు కట్టడంతో మురుగు నీరు వెళ్ళడం లేదని, చెత్తకుప్పలు తొలగించడం లేదనే పిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం, ఆరోగ్య శాఖ విభాగం అధికారులు సమన్వయం చేసుకుని ర్యాంపులు, మెట్లు తొలగించి శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. యాదవ వీధిలో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ కాలువ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. కేజెక్స్ స్కూల్ సందులో చెత్త కుప్పలు ఉండడంతో సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే శుభ్రం చేయాలని అన్నారు. అలాగే ప్రజల నుండి వచ్చిన వినతుల ఆయా విభాగాల అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని అన్నారు. కమిషనర్ వెంట మున్సిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రాజు ఏసిపి మధు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలోనే డెలివరీలో ఎమ్మిగనూరు మొదటి స్థానం..

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

**ఎమ్మిగనూరు ఆగస్టు 19**

**మంగళవారంబితప్పుడు సంకేతాలు ఇవ్వకుండా.. మంచిని ముందుకు తీసుకెళ్లాలి..! ఓటీ పరికరాల భద్రత కోసమే గదికి తాళంఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**



ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మంచి వైద్య సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ఆసుపత్రిలో హెచ్ డిబి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రస్తుతం ఓటి (ఆపరేషన్ థియేటర్) ఓల్డ్ బ్లాక్ లోనే కొనసాగుతున్నాయని, కొత్త బ్లాక్ లో ఉన్న పరికరాల భద్రత కోసం సిబ్బంది గదికి తాళం వేశారని దీన్ని కొందరు ఆస్పత్రికి తాళం వేశారని తప్పుడు ప్రకటనలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. నిన్నటి రోజు (ఆదివారం) నాడు ఆస్పత్రిలో ఏడు డెలివరీ, ముగ్గురికి ఎం.ఎల్.సీ (మెడికల్ లీగల్ కేసు), ఓపి 79 మందికి సేవలందించారని, అలాగే ఒక పోస్టుమార్టం కూడా చేశారని వివరించారు. తప్పుడు ప్రకటన ద్వారా ఆస్పత్రి ప్రతిష్ట దెబ్బ తింటుందని, వాస్తవాలు తెలుసుకొని చూపించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఇక్కడి వైద్యులు మంచి సేవలు అందిస్తున్నారని, ఇంకా కావాల్సిన సౌకర్యాలను ప్రభుత్వానికి ప్రతిపాదన పంపడం జరిగింది తెలిపారు. గత కాంట్రాక్టర్ ఆసుపత్రిలో ఓపి గది కట్టకుండా నిర్మాణం చేసి వెళ్లిపోయారని కూటమి ప్రభుత్వం వచ్చాక తాను ఓపి గది ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మరోపక్క ఇక్కడకు ఫిజీషియన్ వైద్యులను కూడా అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలోనే ఎమ్మిగనూరు ఆసుపత్రి డెలివరీలో మొదటి స్థానంలో నిలిచిందని స్పష్టం చేశారు. క్రిటికల్ కేర్ యూనిట్ కోసం కేంద్రానికి ప్రతిపాదన పంపించడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో కావాల్సిన సిబ్బందిని పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. తప్పుడు సంకేతాలు ఇవ్వకుండా ప్రజలకు మంచి జరిగే విషయాలు కూడా ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సూపర్డెంట్ సుధా, వైద్యులు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి ను పరామర్శించిన బిజెపి మండల నాయకులు దేశాయ్ గురు రాజారావు

**నందవరం(ఉత్తేజిత న్యూస్)**

మండల పరిధిలో టీడీపీ మండల నాయకులు హాలహర్వి రైస్ మిల్ నారాయణ రెడ్డిని పరామర్శించిన బిజెపి నాయుకులు దేశాయ్ గురురాజ్ మరియు బిజెపి జిల్లా కార్యదర్శి దయాసాగర్

నందవరం మండలం హాలహర్వి గ్రామ మాజీ ఎంపీపీ నరసింహ రెడ్డి కుమారుడు టీడీపీ మండల నాయకులు నారాయణ రెడ్డి ఇటీవల గుండె సంబంధిత చికిత్సను చేసుకున్నారు.విషయం తెలుసుకున్న దేశాయ్ గురురాజ్ ఎమ్మిగనూరు పట్టణంలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ప్రసాదించి మిమ్ములను చల్లగా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరుబిజెపి నాయకులు బాస్కర్ శిల్పి , మాజీ సర్పంచు %LLC% కాలువ చైర్మన్ రామన్న గౌడు ,బిజెపి మైనారిటీ నాయకులు బైలుప్పుల సుభాన్ , తలమారి నాగరాజు, చాకలి హనుమన్న, చాకలి వీరేష్, మినల్గా, గని తదితరులు పాల్గోన్నారు.

## చిన్నారి ప్రాణం కాపాడిన కానిస్టేబుల్ కు పోలీస్ స్టేషన్ సిబ్బంది సబ్ ఇన్స్పెక్టర్ రామ్ మోహన్ రెడ్డి సన్మానం...

**ఉత్తేజిత ప్రతినిధి,ఆగస్టు 19.**



ఇటీవల మహానంది దేవస్థానానికి వచ్చిన భక్తులు చిన్నారిని కారులో వదిలి వెళ్లి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న చిన్నారిని కాపాడిన

కానిస్టేబుల్ చంద్రశేఖర్ కు అభినందనలు తెలుపుతూ శభాష్ అంటూ సన్మానం చేసిన తోటి పోలీసు సిబ్బంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి...

ఉత్తేజిత దినపత్రిక



# డేటా సిటీ దిశగా అడుగులు..

## ఢిల్లీ పర్యటనలో లోకేష్ కీలక ప్రతిపాదన!



ఏపీ: పెట్టుబడుల ఆకర్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుం టున్న ప్రభుత్వం ఆ దిశగా అనేక ప్రణాళి కలు రచిస్తోంది. ఓ వైపు జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో సంప్రదింపులు జరుపుతూనే.. కేంద్ర ప్రభుత్వ సహకా రంతో కేంద్ర సంస్థలను కూడా ఏపీకి రప్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ క్రమం లోనే నారా లోకేష్ ఢిల్లీ పర్యటన చేపట్టారు. ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అవుతున్నారు. విదేశాంగ మంత్రి జైశంకర్‌తో భేటీ అయిన నారా లోకేష్.. విశాఖలో డేటా సిటీ ఏర్పాటు, ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కేంద్రం సహకరించాలని కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో నారా లోకేష్ సోమవారం భేటీ అయ్యారు. కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, జేపీ నడ్డా, జైశంకర, హర్దీప్ సింగ్ పూరీలతో నారా లోకేష్ భేటీ అయ్యారు. విదేశాంగ మంత్రి జైశంకర్?తో భేటీ సందర్భంగా నారా లోకేష్ డేటా సిటీ ప్రస్తావన తీసుకువచ్చారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టేందుకు, వివిధ అంతర్జాతీయ కంపెనీలను ఏపీకి ఆహ్వానించేందుకు ఏపీ ప్రభుత్వం నుంచి ఓ బృందం ఇటీవల సింగపూర్ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణ సహా పలువురు ఉన్నతాధికారులతో కూడిన బృందం ఇటీవల సింగపూర్‌లో పర్యటించింది. ఈ పర్యటన తాలూకు వివరాలను నారా లోకేష్.. విదేశాంగ మంత్రి జైశంకర్‌కు వివరించారు. సింగపూర్ ప్రభుత్వంతో జరిపిన చర్చల సారాంశాన్ని వివరించారు. ఈ క్రమంలోనే సాగర తీరం విశాఖపట్నంలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, డేటా సిటీ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని నారా లోకేష్ కోరారు. రాష్ట్రం నుంచి ఎంతో మంది యువత విదేశాల్లో కొలువుల కోసం వెళ్తుంటారని.. అలాంటి వారికి సాఫ్ట్ స్కిల్స్‌లో ట్రైనింగ్ ఇచ్చేందుకు గానూ విశాఖలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, డేటా సిటీ ఏర్పాటుకు సహకరించాలని కేంద్ర మంత్రి జైశంకర్‌కు నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. విశాఖలో డేటా సిటీని అభివృద్ధి చేయడం వల్ల భవిష్యత్తులో ఏపీ టెక్నాలజీ హబ్ గా తయారవుతుందని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం కావాలని కోరారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి , ప్రగతికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందిస్తామని జైశంకర్ హామీ ఇచ్చారు. మరోవైపు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరిని కలిసిన నారా లోకేష్.. ఏపీలో బీపీసీఎల్ సంస్థ నిర్మించే రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్ త్వరితగతిన కార్యకలాపాలను ప్రారంభించేందుకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎడ్యుకేషన్ నెలకొల్పుతామని ప్రకటించింది.

ఈ నేపథ్యంలో ఈ సెంటర్‌ను ఏపీలో ఏర్పాటు చేయాల్సిందిగా కేంద్రాన్ని కోరుతున్నారు నారా లోకేష్. ఫిబ్రవరిలో ఢిల్లీలో పర్యటించిన సందర్భంగానూ నారా లోకేష్ ఇదే విషయాన్ని ప్రస్తావించారు. కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ సందర్భంగా విశాఖలో ఏర్పాటు చేసే డేటా సిటీకి సహకారంతో పాటుగా ఏపీలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎడ్యుకేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఐదేళ్లల్లో 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్.. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నారు. భవిష్యత్తులో ఏఐకు ప్రాధాన్యం పెరుగుతుందని, ఆ రంగంలో మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయనే నమ్మకంతో రాష్ట్ర ప్రభుత్వం ఏఐ రంగం మీద ప్రత్యేక దృష్టి సారించింది.

## వైఎస్సార్‌సీపీ మద్దతు కోరుతూ
# జగన్‌కు కేంద్రమంత్రి ఫోన్

ఏపీ: ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌కు కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికపై జగన్‌తో మాట్లాడారు.. రాధాకృష్ణన్ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలని కోరారు. బీజేపీ నుంచి వచ్చిన ఈ ప్రతిపాద నపై పార్టీ నేతలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని జగన్ రాజ్‌నాథ్ సింగ్‌కు తెలిపారు. జగన్ ఇటీవల ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ టార్గెట్‌గా విమర్శలు చేశారు.. దీంతో బీజేపీ చేసిన ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. త్వరలోనే దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటారని చెబుతున్నారు. వైఎస్సార్‌సీపీ లోక్‌సభలో నలుగురు.. రాజ్యసభలో ఏడుగురు ఎంపీలు ఉన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ ఖరారయ్యారు. ఆదివారం సాయంత్రం బీజేపీ కార్యాలయంలో ప్రధాని మోదీ, అధ్యక్షుడు జేపీ నడ్డా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రాధాకృష్ణన్ ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు. ఆయన తమిళనాడుకు చెందినవారు. సీపీ రాధాకృష్ణన్ గతంలో జారండ్ గవర్నర్‌గా పనిచేశారు. ఆ సమయంలో తెలంగాణ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన ఆరెస్సెస్ నేపథ్యం ఉన్న ఓబీసీ నేత. తమిళ నాడులోని గౌండర్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. రాధాకృష్ణన్ రెండుసార్లు కోయంబత్తూరు నుంచి లోక్‌సభ ఎంపీగా ఎన్నికయ్యారు. ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని నడ్డా విపక్షాలకు పిలుపునిచ్చారు. ఎన్డీయేకు లోక్‌సభ, రాజ్యసభలో బలం ఉండటంతో రాధాకృష్ణన్ ఎన్నిక లాంఛనమే అని టాక్ వినిపిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల నాయకులకు తగిన ప్రాధాన్యం ఇచ్చేలా బీజేపీ సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసింది. రాధాకృష్ణన్ దక్షిణాది బీజేపీలో సీనియర్ నాయకుడు. ఆరెస్సెస్ మద్దతు కూడా ఉంది. 2026లో తమిళనాడు ఎన్నికలు జరగనున్నాయి. ఈ కారణాల వల్ల బీజేపీ రాధాకృష్ణన్‌ను వైపు మొగ్గుచూపిందా అనే చర్చ జరుగుతోంది. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్ర పతి పదవి నుంచి దిగిపోయాక దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం లేకుండా పోయింది.. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నారా అంటున్నారు. తనను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించినందుకు ప్రధాని మోదీ, బీజేపీ, ఎన్డీయే పక్షాలకు రాధాకృష్ణన్ ధన్యవాదాలు తెలిపారు. దేశానికి సేవ చేసే అవకాశం కల్పించారని.. తనపై ఉంచిన నమ్మకానికి భావోద్వేగానికి గురయ్యానన్నారు. దేశం కోసం తన తుదిశ్వాస వరకూ పనిచేస్తానన్నారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై సంచలన నిర్ణయం..

విశాఖ: స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే కొన్ని విభాగాలను ప్రైవేటుపరం చేయగా, తాజాగా 44 విభాగాల ప్రైవేటీకరణకు యాజమాన్యం టెండర్లు పిలిచింది. రా మెటీరియల్ హ్యాండ్లింగ్ ప్లాంట్, కోకోవెన్, సింటర్ ప్లాంట్‌తో పాటు బ్లాస్ట్ ఫర్నేస్, వైర్ రాడ్ మిల్లు వంటి కీలక విభాగాలు ఈ జాబితాలో ఉన్నాయి. దీనిపై ఉద్యోగులు, కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సెప్టెంబర్ 9 వరకు టెండర్ దాఖలుకు గడువు ఉంది. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌కు సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. విశాఖపట



కపం ఉక్కు కర్మాగారంలోని కొన్ని విభాగాలను ప్రైవేటుపరం చేసేందుకు యాజమాన్యం చర్యలు తీసుకుంటోంది. దీంతో ఉద్యోగులు, కార్మికులు ఆందోళన చెందుతు న్నారు. ఇప్పటికే రా మెటీరియల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (ఆర్ఎంహెచ్‌పీ), కోకోవెన్, సింటర్ ప్లాంట్ వంటి విభాగాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారు. థర్మల్ పవర్ ప్లాంటును కూడా ప్రైవేటుపరం చేయడానికి టెండర్ పిలిచారు. దీనికి ఆసక్తి వ్యక్తీకరణ (ఈవోఐ) కోరుతూ ప్రకటన విడుదల చేశారు. తాజాగా రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) ఏకంగా 44 విభాగాల ప్రైవేటీకరణకు టెండర్లు పిలిచింది. దీనికోసం ఈవోఐ జారీ చేసింది. టెండర్ దాఖలు చేయడానికి సెప్టెంబరు 9 వరకు గడువు ఉంది.

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు ఈవోఐలు జారీ చేయడం ఒక మార్గం అని అంటున్నారు కార్మిక సంఘాల నేతలు. ప్రభుత్వం ఇచ్చే ప్యాకేజీ ప్రైవేటీకరణ కోసమే అన్నట్లుగా ఉందని.. పర్మినెంట్ సిబ్బందిని నియమించి, వారితో ప్లాంట్‌ను నడిపించాలని డిమాండ్ చేశారు. వెంటనే ఈవోఐలను యాజమాన్యం ఉపసంహరించుకో వాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో మెయింటెనెన్స్ పనుల కోసం ప్రైవేట్ టెండర్లు పిలిచేవారని.. ఇప్పుడు ముఖ్యమైన పనులను కూడా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు విడుదల చేశారన్నారు. ప్రభుత్వం ప్యాకేజీ ఇచ్చామని చెబుతోందని.. కానీ ప్రభుత్వ రంగ సంస్థను బలోపేతం చేయకుండా ఇలాంటి చర్యలకు పాల్పడటం సరికాదంటున్నారు.

తెలంగాణలోని మాధారం గనులతో పాటు ఉక్కు కర్మాగారంలోని కొన్ని విభాగాలు జాబితాలో చేరాయి. బ్లాస్ట్ ఫర్నేస్ 1, 2, 3లోని కొన్ని సెక్షన్లు, సీపీపీ, వైర్ రాడ్ మిల్ (డబ్ల్యూఆర్ఎం) వంటి విభాగాలు ఇందులో ఉన్నాయి. అలాగే ఎనర్జీ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ (ఈఎండీ), రోలింగ్ మిల్, మెయింటెనెన్స్ డిపార్ట్‌మెంట్ కూడా ఈ జాబితాలో ఉన్నాయి. సెంట్రల్ మిషన్ షాప్ (సీఎంఎస్), ఇంజినీరింగ్ షాప్స్ అండ్ ఫౌండ్రీ (ఈఎస్ అండ్ ఎఫ్) విభాగం కూడా ఉన్నాయి. స్టీల్‌మెన్ షాప్ (ఎస్ఎంఎస్), రిఫ్యాక్టరీ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ (ఆర్ఈడీ), క్రేన్స్ వంటి విభాగాలు కూడా ఈ లిస్టులో ఉన్నాయి.

# ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**రోడ్డుప్రమాదాల నియంతరణకు ప్రతి ఒక్కరూ పోలీసుల కోసం సహకరించాలి**

**హెల్మెట్ ధరించకపోతే జరిమానా తప్పదు**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఆగస్టు 19**





నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో భాగంగా రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలన్న జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీ ఎ స్ ఆదేశాలమేరకు జిల్లావ్యాప్తంగా ఆయా పోలీస్ అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న హైవేలలో, రద్దీ ప్రాంతాలలో, ముఖ్యమైన కూడళ్లలో అవగాహన కల్పించడానికి అనువైన అన్ని ప్రదేశాలలో రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. మోటార్ సైకిల్ పై ప్రయాణించే వారు అతివేగంగా ప్రయాణించడం వల్ల మరియు హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరగడంతో పాటు ప్రాణం కలుగుతుంది. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ ధరించకపోతే జరిమానా తప్పదని పోలీసు అధికారులు హెచ్చరించారు.



# ఉచిత బస్సు ఆ మహిళలకు వర్తించదు..



ఏపీ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం.. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని నాలుగు మండలాల మహిళలకు అందడం లేదు. ఎటపాక, కూనవరం, వీఆర్‌పురం, చింతూరు మండలాల మహిళలకు ఈ పథకం వర్తించకపోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతాల నుంచి భద్రాచలం వెళ్లే బస్సులను అంతర్రాష్ట్ర సర్వీసులుగా పరిగణించడమే దీనికి కారణమని అధికారులు చెబుతున్నారు. తమకు ఏపీలోని చివరి స్టాప్ వరకైనా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని మహిళలు కోరుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం అమలవుతుండగా.. 'స్త్రీ శక్తి' పథకం నాలుగు మండలాల్లో మాత్రం అమలు కావడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని కొన్ని మండలాల్లో అమలు కావడం లేదు. ఎటపాక, కూనవరం, వీఆర్‌పురం, చింతూరు మండలాల మహిళలకు ఈ పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం అందుబాటు లో లేదు. ఈ మండలాలు రాష్ట్ర సరిహద్దుల్లో ఉండటమే దీనికి కారణం. ఈ మండలాలకు ఆర్టీసీ బస్సులు తెలంగాణలోని భద్రాచలం వరకు తిరుగుతున్నాయి. అధికారులు వీటిని అంతర్రాష్ట్ర సర్వీసులుగా చూపిస్తున్నారు.. దీనివల్ల ఈ నాలుగు మండలాల మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలగానే మిగిలిపోయింది.

ఏపీ నుంచి ఆర్టీసీ బస్సులు కొన్ని తెలంగాణలోని భద్రాచలం వరకు వెళతాయి. కొన్ని బస్సులు ప్రయాణించే మార్గాల్లో రెండు కిలోమీటర్లు ప్రయాణిస్తే భద్రాచలం వస్తుంది.. అయితే తమకు ఏపీలోని చివరి స్టాప్ వరకైనా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి అని మహిళలు కోరుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించి.. తమకు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి అంటున్నారు. ఈ నాలుగు మండలాల వారికి ఈ ఇబ్బంది ఎదురవుతోందంటున్నారు. భద్రాచలం నుండి విలీన మండలాలకు వెళ్లే బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంపై స్పష్టత కోరుతున్నారు. నెల్లిపాక వరకు టికెట్ కొని, అక్కడి నుండి ఉచితంగా ప్రయాణించేందుకు అనుమతించాలని మహిళలు అభ్యర్థిస్తున్నారు. కాకినాడ, రాజమహేంద్రవరం, రాజోలు, గోకవరం డిపోల నుండి భద్రాచలం వెళ్లే బస్సుల్లోనూ నెల్లిపాక వరకు ఉచిత ప్రయాణం కల్పించాలని కోరుతున్నారు. ఏపీ నుంచి తెలంగాణలోని భద్రాచలానికి బస్సులు నడుస్తున్నాయి. విజయవాడ, గన్నవరం, కాకినాడ, గోకవరం, రాజమహేంద్రవరం, రాజోలు డిపోల నుండి బస్సులు ప్రతిరోజు భద్రాచలం వెళ్తాయి. వీఆర్‌పురం నుండి కూనవరం మీదుగా పల్లెవెలుగు బస్సులు షటిల్ సర్వీసులుగా నడుస్తున్నాయి. ఏపీలో మహిళలకు స్త్రీ శక్తి పథకం కింద పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ అవకాశం ఉంది.. ప్రభుత్వ గుర్తింపు కార్డు (రేషన్ కార్డు లేదా ఆధార్ కార్డు వంటివి) చూపిస్తే చాలు. మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ "స్త్రీ శక్తి" పథకం ద్వారా దాదాపు 2.62 కోట్ల మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుంది. ఈ పథకం వల్ల ప్రభుత్వానికి ప్రతి ఏటా రూ.1,942 కోట్లు భారం పడుతుంది. ట్రాన్స్‌జెండర్లకు కూడా ఉచిత బస్సు ప్రయాణాన్ని వర్తిస్తుంది. అయితే అంతర్రాష్ట్ర బస్సులకు మాత్రం కండిషన్స్ అప్లై అంటున్నారు.

# మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి బిగ్ రిలీఫ్..



ఏపీ: మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డికి బిగ్ రిలీఫ్ లభించింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కాకాణి గోవర్ధన్ రెడ్డికి బెయిల్ మం జూరు చేసింది. రుస్తుం మైనింగ్ కేసులో కాకాణికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది ఏపీ హైకోర్టు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకూ 8 కేసులలో ఆయనకు బెయిల్ వచ్చింది. దీంతో ఆగస్ట్ 18న జైలు నుంచి విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి భారీ ఊరట లభించింది. కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. మైకా మైనింగ్ కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కోర్టు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇప్పటి వరకూ మొత్తం ఎనిమిది కేసుల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డికి బెయిల్ మంజూరైనట్లు అయ్యింది. ఈ నేపథ్యంలో గత 85రోజులుగా జైల్లో ఉన్న ఆయన.. మంగళవారం జైలు నుంచి విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అక్రమ మైనింగ్, అక్రమ రవాణా, రూల్స్‌కు వ్యతిరేకంగా పేలుడు పదార్థాల వాడకం, గిరిజనులను బెదిరించారనే ఆరోపణలపై మే నెలలో కాకాణి గోవర్ధన్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు.అప్పటి నుంచి ఆయన రిమాండ్ ఖైదీగా జైల్లో ఉన్నారు.

కాకాణిపై నమోదైన పలు కేసులలో ఇప్పటికే బెయిల్ మంజూరు కాగా.. తాజాగా రుస్తుం మైనింగ్ కేసులోనూ ఊరట లభించింది. పొదలకూరు మండలం తాటిపర్తిలోని రుస్తుం మైన్స్‌లో అక్రమ మైనింగ్ జరిగిందనే ఆరోపణలపై 2025 ఫిబ్రవరిలో మైనింగ్ శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు పొదలకూరు పోలీసులు కాకాణిపై కేసు నమోదు చేశారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి మీద నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు. ఈ కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఏ4గా చేర్చారు. తాజాగా ఈ కేసులో ఆయనకు బెయిల్ రావటంతో జైలు నుంచి విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్ట్ అక్రమమని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగడుతున్నారనే కారణంతోనే కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని వైసీపీ నేతలు మండిపడుతు న్నారు. కాకాణిపై తప్పుడు కేసులు పెట్టి వేధించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. తాజాగా హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో వైసీపీ కార్యకర్త లు, కాకాణి మద్దతుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 85 రోజుల తర్వాత జైలు నుంచి బయటకు వస్తారంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నాయి నెల్లూరు వైసీపీ శ్రేణులు.

# దర్శనం కోసం భక్తుల పరుగులు..

తిరుమల: వరుస సెలవుల కారణంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నిండిపోయింది. సర్వదర్శనానికి 20 గంటల సమయం పడుతోంది. అయితే, కొందరు ఆగస్టు 16న భక్తులు పరుగులు తీస్తున్నారంటూ తప్పుడు వీడియోను వైరల్ చేశారు. దీనిపై స్పందించిన ఫ్యాక్ట్ చెక్ టీమ్ అది ఫేక్ వీడియో అని తేల్చింది. భక్తులు క్యూ లైన్లలో సాఫీగా వెళ్తున్నారని, తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని విజ్ఞప్తి చేసింది.

తిరుమలలో భక్తుల రద్దీ కనిపిస్తోంది.. వీకెండ్‌తో పాటుగా వరుసగా మూడు రోజుల పాటూ సెలవులు రావడంతో కొండపై రద్దీ పెరిగింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్టుమెంట్లు నిండి కృష్ణ తేజ గెస్ట్‌హౌస్ వరకు క్యూ లైన్‌లో భక్తులు వేచి ఉన్నారు. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 20 గంటల సమయం పడుతోందని చెబుతున్నారు. రూ.300 దర్శనానికి 3-4 గంటల సమయం.. సర్వ దర్శనం టోకెన్ పొందిన భక్తులకు 4-6 గంటల సమయం పడుతుంది. ఆదివారం శ్రీవారిని 86,364 మంది భక్తులు దర్శించుకున్నారు.. 30,712 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.46 కోట్లు వచ్చిది. తిరుమలలో భక్తుల రద్దీపై ఓ వీడియో వైరల్ అయ్యింది.. ' తిరుమలలో భక్తులు పరుగులు .. శనివారం ఉదయం (ఆగస్టు 16న) నుంచి క్యూ లైన్లలో ఉన్న భక్తులు.. టీటీడీ తికమక ప్రకటనతో దర్శనానికి రోడ్డుపై భక్తులు పరుగులు.. తొక్కిసలాట లాంటి ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు నారా చంద్రబాబు నాయుడు?' అంటూ కొందరు ఓ వీడియోను ట్వీట్ చేయడంతో వైరల్ అయ్యింది. తిరుమలలో వీడియో వైరల్ కావంతో ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్ట్ చెక్ టీమ్ స్పందించింది. ఈ వీడియోకు సంబంధించి ఏం జరిగిందో వివరణ ఇచ్చింది.. తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేసింది. కొంతమంది ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

'ఆగస్టు 16వ తేదీ శనివారం ఉదయం తిరుమలలో భక్తులు పరుగులు తీసారని... టీటీడీ చేసిన తికమక ప్రకటనే దానికి కారణమని... తొక్కిసలాట జరిగితే ఎవరు బాద్యులని ప్రశ్నిస్తూ ఒక ఫేక్ వీడియో పెట్టి కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. అది కేవలం ఫేక్ వీడియో. వరుస సెలవుల రద్దీని దృష్టిలో పెట్టుకుని టీటీడీ కొన్ని ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఫలితంగా ఎక్కడా భక్తులు గందరగోళానికి గురి కావడం కానీ, పరుగులు పెట్టడం కానీ జరగలేదు. ఆగస్టు 16 వ తేదీ నాటి వాస్తవ వీడియో చూసిన వారెవరికైనా అక్కడ భక్తులెవరూ ప్రమాదకరంగా పరుగులు పెట్టలేదని.. క్యూ లైన్లలో సాఫీగా వెళ్ళి దర్శనం చేసుకున్నారని అర్థం అవుతుంది. తిరుమల విషయంలో కొందరు కావాలనే ఇటువంటి ఫేక్ ప్రచారాలకు దిగుతూ, భక్తులను భయభ్రాంతులకు గురిచేస్తూ.. వారి మనోభా వాలను రెచ్చగొట్టే కుట్రలు చేస్తున్నారు. స్వామి పై నమ్మకం లేని కొందరు చేస్తున్న కుట్ర ఇది. అటువంటి వారిని ప్రభుత్వం ఉపేక్షించదు. చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటుంది' అని ఫ్యాక్ట్ చెక్ టీమ్ హెచ్చరించింది. మొత్తం మీద తిరుమలలో వీడియోపై ఫ్యాక్ట్ చెక్ టీమ్ క్లారిటీ ఇచ్చింది.

# ఇలా చేస్తే తగ్గుతుంది..!



కొన్నిసార్లు.. ఏదో బరువు మోసినట్లు, మెడపై ఒత్తినట్లు.. మెడ నుంచి భుజాల వరకూ నొప్పి వస్తూ ఉంటుంది. ఇలా ఉంటే.. ఏ పని చేసుకోలేరు, చిన్న బరువు ఎత్తినా ఇబ్బందిగా ఉంటుంది. అదే పనిగా కంప్యూటర్ ముందు కూర్చొన్నా, వంటగదిలో గంటల కొద్దీ నిలబడి పనిచేసినా ఈ నొప్పి వస్తుంటుంది. ఈ నొప్పి నుంచి ఎలా ఉపశమనం పొందాలో ఈ స్టోరీలో చూద్దాం.

కుర్చీలో నిటారుగా కూర్చోవాలి. చేతులను అలాగే ఉంచి, భుజాలతో చెవులను తాకుతున్నట్లుగా చేయాలి. అలా 10-20 సార్లు చేయండి. ఆ తర్వాత నిటారుగా కూర్చొని మెడ వంచి తల భుజానికి ఆనేలా కొన్ని సెకన్లపాటు ఉంచాలి. ఇరువైపులా కొద్దిసేపు ఇలా చేస్తే నొప్పి నుంచి కొంత ఉపశమనం లభిస్తుంది.

నొప్పి ఎక్కువగా ఇబ్బంది పెడుతుంటే.. పని పక్కన పెట్టి, కొంచెం సేపు పడుకొని విశ్రాంతి తీసుకోండి. ఇంకా తగ్గకపోతే.. ఏదైనా క్లాత్‌లో ఐస్ క్యూబ్స్ వేసుకుని నొప్పి ఉన్న ప్రాంతంలో అద్ది ఉంచండి. 10-20 నిమిషాలు ఉంచితే నొప్పి దూరమవుతుంది. రోజులో కనీసం 3-4 సార్లు ఇలా చేస్తే నొప్పి కొంత తగ్గుతుంది.

చేతులను ముందుకు చాచి, ఒక్కో చేతిని సవ్య, అపసవ్య దిశల్లో సర్కిల్‌లో తిప్పాలి. ఇలా 5-10 నిమిషాలు చేసినా ఉపశమనం దొరుకుతుంది. %ంష్ట్రశీబశ్రీఎవతీ జూఖఅఅ మెడ నుంచి భుజం వరకు నొప్పి ఇబ్బంది పెడుతుంటే.. చేతులను పక్కకీ, ముందుకీ చాచండి.. ఆ తర్వాత కిందకి దించండి.

కుర్చీలో మెడను వెనక్కి వాల్చినట్లు కూర్చున్నా మంచిదే.

శరీరం అలసి పోయినా.. ఏదో పొడుస్తున్నట్లుగా ఈ నొప్పి వస్తుందని నిపుణులు అంటున్నారు. అదే పనిగా కూర్చొని లేదా నిల్చొని ఉంటున్నామని అనిపిస్తే మధ్య మధ్యలో




నడవడం, కాసేపు చేతులు, మెడ స్ట్రెచింగ్ వంటివి చేస్తే ఈ సమస్య ఉండదు. గోరువెచ్చని నీటిలో కాస్త కళ్లుప్పు వేసుకొని స్నానం చేసినా వాపు కారణంగా వచ్చే నొప్పు తగ్గుతుంది. లేదా వేడినీటి కాపడమైనా సరిపోతుం ది. అయితే నేరుగా చర్మంపై పెట్టకండి. ఏంత చేసిన నొప్పి తగ్గకపోతే.. డాక్టర్‌ను సంప్రదిం చడం మేలు.

# చలికాలంలో వెల్లుల్లి తింటే..



చలికాలంలో డైట్‌లో చేంజెస్ చేయడం చాలా ముఖ్యం. కొన్ని ఫుడ్స్ తీసుకుంటే ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు. అందులో భాగంగా వెల్లుల్లి తినడం ఎందుకు ముఖ్యమో తెలుసుకుందాం.

చలికాలంలో వెల్లుల్లి తింటే చాల సమస్యలు దూరమవుతాయి. వెల్లుల్లిలో జలుబు, ఫ్లూ వంటి సమస్యలని దూరం చేసే ఎన్నో లక్షణాలు ఉన్నాయి. వెల్లుల్లిలో ఉండే కొన్ని పోషకాలు ఇమ్యూనిటీని బలంగా చేస్తాయి. దీంతో చాలా ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. అవేంటో తెలుసుకోండి.



వెల్లుల్లిలోని పోషకాలు.. వెల్లుల్లిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి ఇన్ఫెక్షన్లతో పోరాడేందుకు సాయపడతాయి. అల్లిసిన్ అనే సమ్మేళనం కూడా ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్స్ నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు. వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. దీంతో ఫ్రీ రాడికల్స్ నుండి శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడి ఇమ్యూనిటీని పెంచుతాయి.


జలుబు, ఫ్లూ.. చలికాలంలో జలుబు, దగ్గు వంటి సమస్యలతో చిన్నపిల్లలే కాకుండా పెద్దలు కూడా బాధపడుతుంటారు. అలాంటి వారు రెగ్యులర్‌గా వెల్లుల్లిని తినాలి. వెల్లుల్లిని పచ్చళ్ళు, కూరల్లో కలపి తింటే ఇమ్యూనిటీ పెరిగి జలుబు దూరమవుతుంది.

శరీర ఉష్ణోగ్రత పెరగడం.. వెల్లుల్లిలో వేడి పుట్టించే గుణాలు ఉన్నాయి. ఇవి శరీర ఉష్ణోగ్రతని పెంచి చలిని తగ్గిస్తుంది. వెల్లులి తీసుకుంటే రక్త ప్రసరణ పెరుగుతుంది. ఇది చేతులు, కాళ్ళకి వెచ్చదనాన్ని అందించి జలుబు నుండి ఉపశమనం అందుతుంది.

గుండె ఆరోగ్యం.. చలికాలంలో వెల్లుల్లి రసం తీసుకుంటే వ్యాధులని తగ్గించి గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తపోటుని తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్తప్రసరణ మెరుగ్గా ఉంటుంది. చలికాలంలో గుండెపోటు, ఇతర సమస్యలు దూరమవుతాయి.

ఇమ్యూనిటీ.. వెల్లుల్లిలోని అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, ఇమ్యునోమోడ్యులేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెరుగుతుంది. కాబట్టి, చలికాలంలో వెల్లుల్లి తినడం మంచిది. జీర్ణరసాలు, ఎంజైమ్స్ ఉత్పత్తిని ప్రేరేపించడంలో సాయపడుతుంది. ఆహారాన్ని జీర్ణం చేయడం, పోషకాలను గ్రహించడాన్ని సులభతరం చేస్తుంది. దీంతో ఆహారం నుండి అవసరమైన పోషకాలు శరీరానికి అందుతాయి.

# ఈ జాగ్రత్తలు కచ్చితంగా తీసుకోవాలి



మేకప్ అంటే అమ్మాయిలకు ఎంతిష్టమో స్పెషల్‌గా చెప్పనవరం లేదు. పార్టీలు, ఫంక్షన్స్ ఉన్నప్పుడైతే మేకప్ తప్పని సరి. ఇష్టంతోనే కాదు.. కొందరు వృత్తిలో భాగంగానూ రోజూ మేకప్ వేసుకోవలసి ఉంటుంది. రోజూ మేకప్ వేసుకుంటే.. అది చర్మంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మేకప్ ఉత్పత్తుల్లో కెమికల్స్ కారణంగా చర్మం దెబ్బతింటుంది. మేకప్ కారణంగా చర్మం పొడిబారడం, మొటిమలు, వృద్ధాప్య ఛాయలు త్వరగా రావడం వంటి సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. ప్రీ, పోస్ట్ మేకప్ తీసుకుంటే.. మేకప్ నుంచి చర్మాన్ని రక్షించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. చర్మాన్ని మేకప్ నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.



సరైన బేస్ ఎంచుకోండి..

మీ రు మేకప్ వేసుకునేముందు, చర్మానికి సరైన బేస్ అప్లై చేయడం చాలా ముఖ్యం. పగటిపూట.. ఫౌండేషన్, క్రీమ్‌ను ధరించే ముందు ప్రైమర్ లాంటి ముగింపుని ఇచ్చే మాయిశ్చరైజర్‌లు, సన్‌స్క్రీన్‌లు అప్లై చేసుకోవడం చాలా ముఖ్యం. సాయంత్రం పూట మేకప్ వేసుకుంటుంటే.. నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌లను ఉపయోగించి చర్మాన్ని హైడ్రేట్ చేయడం ముఖ్యం, దాని తర్వాత.. మేకప్ ఎక్కుసేపు ఉండటానికి.. జెల్ ఆధారిత ప్రైమర్‌ను అప్లై చేయండి.



మేకప్ ఉత్పత్తులకు రంగు, సువాసన ఇవ్వడానికి వాటిలో విషపూరితమైన కెమికల్స్ వాడే అవకాశం ఉంది. ఈ కెమికల్స్ మీ చర్మానికి హాని చేస్తాయి. మీ మేకప్ ఉత్పత్తులలో హానికరమైన కెమికల్స్ లేకుండా జాగ్రత్తపడండి. పారాబెన్స్, ఫార్మాల్డిహైడ్, పాదరసం, థాలేట్స్, సీసం, సమ్మేళనాలు ఎండోక్రైన్ వ్యవస్థలు, సంతానోత్పత్తికి అంతరాయం కలిగిస్తాయి. ఈ కెమికల్స్ కారణంగా.. క్యాన్సర్ ముప్పు కూడా పెరుగుతుంది. మీరు సాధ్యమైనంత వరకు సహజ ఉత్పత్తులు వాడటానికి ప్రయత్నించండి. మీ చర్మానికి మాత్రమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా సురక్షితమైన మేకప్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం.

మేకప్ బ్రష్‌లను శుభ్రం చేయండి.. మేకప్ అప్లై చేయడానికి ఉపయోగించే బ్రష్‌లు, స్పాంజ్‌లు, అప్లికేటర్‌లను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మీ మేకప్ బ్రష్‌లను యాంటిసెప్టిక్ లిక్విడ్ సబ్బుతో డీప్ క్లీన్ చేయాలి. బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్ ఉపయోగించి స్పాంజ్‌లను శుభ్రం చేసుకోవాలి. స్పాంజ్‌లను బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోవచ్చు. ఇవి స్పాంజ్‌ల నుంచి కన్సీలర్, ఫౌండేషన్ మరకలను తొలగిస్తుంది. ప్రతిరోజూ మేకప్ వేసుకునే వారు.. వారానికి రెండుసార్లు మేకప్ బ్లష్‌లను శుభ్రం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బ్రష్‌లు, స్పాంజ్‌లను ఆరబెట్టడానికి హెయిర్‌డ్రైర్‌ను ఉపయోగించవచ్చు.

మేకప్ శుభ్రంగా రిమూవ్ చేయండి.. మేకప్‌ను సరిగ్గా రిమూవ్ చేయకపోతే.. చర్మ సమస్యలు ఎదురవుతాయి. మేకప్ తొలగించుకునే క్రమంలో రిమూవర్ ఉపయోగించినా.. గట్టిగా రుద్దుతూ మరీ శుభ్రం చేసుకుంటారు కొంతమంది. అయితే ఇలా చేయడం వల్ల చర్మం డ్యామేజ్ అయ్యే ప్రమాదమే ఎక్కువ అంటున్నారు నిపుణులు. అందుకే నెమ్మదిగా తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చర్మానికి జిడ్డుగా అతుక్కుపోయిన మేకప్‌ను ముందుగా కరిగించాల్సి ఉంటుంది. ఇందుకోసం మేకప్‌ను తొలగించే క్లెన్సర్లు బయట దొరుకుతాయి. కాస్త ఎక్కువగా మేకప్ వేసిన భాగంలో ఈ కాటన్‌ని కొన్ని సెకన్ల పాటు అలాగే ఉంచాలి. ఇలా చేయడం వల్ల మేకప్ కరిగిపో తుంది. అప్పుడు తొలగించడం సులభమవు తుంది. ఆ తర్వాత. . ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను చేతు ల్లోకి తీసుకొని ముఖా నికి, మెడకు బాగా పట్టించి 2-3 నిమిషాల తర్వాత కాటన్ ప్యాడ్లతో తుడిచేసుకుంటే సరి. లిప్‌స్టిక్‌ను సైతం కొబ్బరినూనెతో ఇలాగే తొలగించుకోవచ్చు. కొన్ని రకాల మేకప్ రిమూవర్స్ చర్మంలోని సహజ సిద్ధమైన నూనెల్ని తొలగిస్తాయి. ఇలాంట ప్పుడు మేకప్ తొలగించుకొని, ముఖం శు భ్రం చేసు కున్న తర్వాత చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం తప్పనిసరి. ఇక పెదాలకు లిప్‌బామ్, కళ్లకు ఐ క్రీమ్.. వంటివీ ఆయా భాగాల్ని తేమగా ఉంచేందుకు తోడ్పడతాయి.

# ముఖం మెరుస్తుందట..



ముఖం అందంగా కనిపించాలని చాలా మంది రోజ్‌వాటర్ రాస్తుంటారు. కానీ, అందులో బంగాళాదుంప రసం కలిపి ముఖానికి రాస్తే మరింత కాంతివంతంగా మారుతుంది. పూర్తి వివరాలు తెలుసుకోండి. ఈ రెండింటిని కలిపి రాస్తే మొటిమలు, మచ్చలు తగ్గి ముఖం మెరుస్తుందట.. సాధారణంగా ముఖంపై మచ్చలు పోగొట్టి అట్రాక్టివ్‌గా కనిపించాలంటే బంగాళాదుంప రసం హెల్ప్ చేస్తుంది. దీని వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్, విటమిన్స్ చర్మాన్ని చక్కగా కనిపించేలా చేస్తాయి.

బంగాళాదుంప, రోజ్‌వాటర్..

బంగాళాదుంప రసం, రోజ్ వాటర్ కలిపి ముఖానికి అప్లై చేస్తే చర్మానికి మేలు జరుగుతుంది. అవేంటి? ఈ రెండింటిని కలిపి ఎలా అప్లై చేయాలి. వీటి వల్ల కలిగే లాభాలు ఏంటో పూర్తిగా తెలుసుకోండి.

మొటిమలు.. ఈ రెండింటిని కలిపి రాస్తే ముఖంపై మొటిమల సమస్య కూడా తగ్గుతుంది. రెండింటిని బాగా కలిపి ముఖానికి అప్లై చేసి తర్వాత సాధారణ నీటితో కడగాలి. ఇలా చేస్తే మొటిమల సమస్య తగ్గుతుంది.





పిగ్మంటేషన్.. మీ చర్మం నల్లగా ఉంటే బంగాళాదుంప రసం, రోజ్ వాటర్ రెండూ కూడా డార్క్ స్కిన్‌ని దూరం చేస్తుంది. చర్మం నల్లబడడం, పిగ్మంటేషన్ రెండింటిని దూరం చేస్తాయి. ఇందుకోసం రెండింటిని కలిపి చర్మానికి అప్లై చేసి 10 నుండి 15 నిమిషాల పాటు అలానే ఉంచి చర్మాన్ని క్లీన్ చేయండి. ఇక చర్మంపై ఏర్పడిన మచ్చల్ని తగ్గించడంలోనూ రోజ్ వాటర్, బంగాళాదుంప జ్యూస్ హెల్ప్ చేస్తుంది. ఈ రెండింటిని ఓ గిన్నెలో కలిపి అందులోనే పసుపు రాయండి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి 20 నిమిషాల తర్వాత ముఖాన్ని క్లీన్ చేస్తే మచ్చలు తగ్గి ముఖం కాంతివంతంగా మారతుంది.



# ఈ స్నాక్స్ తింటే.. బరువు కంట్రోల్‌లో ఉంటుంది..!

శీతాకాలంలో కొంతమంది బరువు పెరుగుతుంటారు. వాతావరణం చల్లగా ఉండటం, చలి వంటి కారణాల వల్ల.. వ్యాయమం చేయడానికి చాలామంది బద్ధకిస్తూ ఉంటారు. అంతేకాదు, ఈ సీజన్‌లో జీవక్రియ పనితీరు నెమ్మదిస్తుంది. దీంతో శరీరంలో పేరుకున్న ఫ్యాట్ కరగడానికి చాలా కష్టం అవుతుంది. దీంతో చాలామంది బరువు పెరుగుతారు. బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి మన డైట్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సీజన్ కొన్ని హెల్తీ స్నాక్స్ మన డైట్‌లో చేర్చుకుంటే.. బరువును కంట్లోల్‌లో ఉంచడానికి సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. వీటిలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి మీ ఆకలని కంట్రోల్‌లో ఉంచుతాయి, కేలరీ ఇన్‌టేక్ తగ్గిస్తాయి. తద్వారా బరువు కంట్రోల్‌లో ఉంటుంది. అంతకాదా, బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి, రోజంతా మిమ్మల్ని యాక్టివ్‌గా ఉంచడానికీ తోడ్పడతాయి.?

వేయించిన శనగలు.. మీ బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి, బరువు తగ్గించుకోవడానికి.. వేయించిన శనగలు బెస్ట్ స్నాకింగ్ ఆప్షన్. సెనగల్లోని ప్రొటీన్, ఫైబర్ కలిసి నెమ్మదిగా జీర్ణం కావడంతోపాటు ఆకలికి సంబంధించిన హార్మోన్ శాతాన్ని తగ్గిస్తాయి. ఫలితంగా క్యాలరీల శాతం తగ్గడంతో సెనగల్ని తినేవాళ్లలో బరువుతోపాటు నడుం చుట్టుకొలత కూడా తగ్గిందని నిపుణులు అంటున్నారు. సెనగల్లోని ఫైబర్ మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. ఫైబర్ పొట్టలోని బ్యాక్టీరియాను ఆరోగ్యంగానూ ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌నీ తగ్గిస్తుంది.

బ్రెర్లీలు, యోగర్ట్.. యోగర్ట్‌లో ప్రొటీన్ అధికంగా ఉంటుంది.. ఇది కణజాలాలను నిర్మించడానికి, మరమ్మత్తు చేయడానికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్ రిచ్ బెర్రీలను పెరుగులో యాడ్ చేసుకుని తింటే.. శరీరానికి అవసమైన విటమిన్లు, మినరల్స్ అందిస్తుంది. గట్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

డార్క్ చాక్లెట్.. డార్క్ చాక్లెట్‌లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. రా కోకో పౌడర్, 80-90 శాతం డార్క్ చాక్లెట్ ఉన్నవే ఎంచుకోండి. ఇది చెడు కొవ్వును తగ్గించడమే కాదు రోగనిరోధక శక్తినీ పెంచుతుంది. రోజుకి 1 లేదా 2 క్యూబ్స్ తీసుకుంటే చాలు.





ఆల్మండ్ బటర్, యాపిల్ ముక్కలు.. యాపిల్స్‌లో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఫైబర్ మీ కడుపును నిండుగా ఉంచుతుంది, తద్వారా మీ అతిగా తినకుండా కంట్రోల్‌లో ఉంచుతుంది. ఇది మీరు బరువు పెరగకుండా సహాయపడుతుంది. ఆల్మెండ్ బటర్‌లోని ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరానికి మేలు చేస్తాయి.



వేయించిన నట్స్.. బాదం, వాల్‌నట్స్, జీడిపప్పులు, పిస్తా వంటి డ్రైఫ్రూట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. రోజూ గుప్పెడు వేయించిన డ్రై ఫ్రూట్స్ తింటే.. మీ కడుపు నిండుగా ఉంటుంది. ఈ గింజల్లోని ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు మీ బరువును కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గించి.. మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.



ఉడకబెట్టిన చిలగడదుంపలు.. చిలగడ దుంపల్లో బీటా-కెరొటిన్, విటమిన్-ఈ, సి, బి-6, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. వీటిల్లో గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. ఈ దుంపల్లో మనకి అవసరమైన ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది శరీర కణాల సామర్థ్యాన్ని పెంచి అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరాని మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా రోగ నిరోధక వ్యవస్థకు కీలకమైన తెల్లరక్తకణాల ఉత్పత్తికి సాయపడతాయి. వీటిలో ఉండే కెరొటెనాయిడ్స్ యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తూ రక్తంలో చక్కెర స్థాయిని, ఇన్సులిన్‌ను నియంత్రిస్తాయి. తద్వారా తిన్న పదార్థాలు కొవ్వుగా మారకుండా చేస్తాయి. ఇవి స్నాక్ రూపంలో తీసుకుంటే.. మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది.

# జాబ్ ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. ఈ 5 ఫుడ్స్ అసలు తినొద్దు..!

మీ డ్రీమ్ జాబ్ ఇంటర్వ్యూ కోసం మీరు చాలా బాగ రెడీ అయ్యారు. ఆ జాబ్ మీకే వస్తుంది అనే నమ్మకంతో ఉన్నారు. ఇంటర్వ్యూ చేసే వారి ఎదుట చాలా కాన్ఫిడెంట్‌గా కూర్చున్నారు. అంతా మీరు అనుకున్నట్లే జరుగుతుంది, ప్రతీది కరెక్ట్‌గా ఉంది అనుకునే సమయంలో.. మీ పొట్టలో గడబిడగా ఉన్నట్లు, కడుపులో నుంచి శబ్దాలు, నోటి నుంచి బ్రేవ్ మనే సౌండ్స్ వస్తే.. ఇంటర్వ్యూ చేసే వ్యక్తి మిమ్మల్ని వింతగా, అశ్చర్యంగా చూస్తూ ఉంటారు. ఈ పరిస్థితి మీకు ఎబ్బెట్టుగా అనిపించవచ్చు. మీరు ఇంటర్వ్యూకు వచ్చే ముందు తిన్న ఆహారం వల్ల ఈ వింత పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉంది.



ఇబ్బందికర పరిస్థితులను నివారించడానికి ఇంటర్వ్యూకు వెళ్లే ముందు పూర్తిగా నివారించాల్సిన కొన్ని ఆహారాలు ఉన్నాయి.



ఉల్లిపాయలు, వెల్లుల్లి.. ఉల్లిపాయలు, వెల్లుల్లి దాదాపు అన్ని వంటల్లో ఉంటాయి. అయితే, జాబ్ ఇంటర్వ్యూకు వెళ్లేటప్పుడు.. ఉల్లిపాయ, వెల్లుల్లి ఉన్న వంటకాలను తినకుండా ఉండటం మంచిది. ఈ రెండు ఆహారాలకు ఘాటైన వాసన ఉంటుంది, ఇవి నోటిద దర్వాసనకు కారణం అవుతాయి. మీ నోటి నుంచి దుర్వాసన వస్తే.. మిమ్మల్ని ఇంటర్వ్యూ చేసే వ్యక్తికి మీపై చెడు అభిప్రాయం కలుగిస్తుంది, మీరు శుభ్రంగా ఉండరనే అభిప్రాయం వారికి కలుగుతుంది. ఉల్లిపాయ, వెల్లుల్లి కడుపు ఉబ్బరం, కడుపులో అసౌకర్యం వంటి సమస్యలను కూడా కలిగిస్తాయి. ఒకవేళ మీరు ఇంటర్వ్యూకు ముందు వాటిని తిన్నా.. కచ్చితంగా బ్రష్ చేసుకోండి.



వేయించిన ఆహారం.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు వేయించిన ఆహారాన్ని నివారించండి. వేయించిన ఆహార పదార్థాల్లో.. నూనె ఎక్కువగా ఉంటుంది. ఇది అజీర్ణం, వికారం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అవి మీ కడుపులో రంబ్లింగ్ శబ్దాలను కూడా కలిగిస్తాయి, ఇది చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. మీ ఇంటర్వ్యూకు వెళ్లే ముందు కచోరీ, ఫ్రెంచ్ ఫ్రైస్, పకోడి వంటి ఫ్రైడ్ ఫుడ్స్ తినొద్దు.



కెఫిన్.. చాలామంది ఇంటర్వ్యూలో యాక్టివ్‌గా సమాధానాలు చెప్పడానికి, రిఫ్రెష్‌గా ఉండటానికి.. కాఫీ, టీ లాంటి కెఫిన్ డ్రింక్స్ తాగుతుంటారు. అయితే, ఇంటర్వ్యూకు వెళ్లే ముందు ఇవి తాగితే.. మీ ఏకాగ్రత దెబ్బతింటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని వాటికి పూర్తిగా దూరం పెట్టడం మంచిది.



షుగర్ ఫుడ్స్.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. స్వీట్స్, కేక్‌లు, డోనట్స్, చాక్లెట్స్, క్యాండీలు వంటి.. చక్కెర అధికంగా ఉండే ఫుడ్స్ తినొద్దు. ఇవి వికారం, వణుకుతున్న అనుభూతిని కలిగిస్తుంది. వాటికి బదులు ప్రొటీన్, ఫైబర్ రిచ్ ఫుడ్స్ తీసుకోండి. ఇవి మమ్మల్ని యాక్టివ్‌గా ఉంచుతాయి.

కార్బోనేటేడ్ డ్రింక్స్.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. కార్బోనేటేడ్ డ్రింక్స్‌కు దూరంగా ఉండాలి. వీటిలో చక్కెరతో పాటు కార్బన్ డై ఆక్సైడ్ కూడా ఉంటుంది. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. దీనికారణంగా గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదురవుతాయి.

## డిసెంబర్ 27 నుంచే అమలు..

మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి అలర్ట్. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్‌కి చెందిన ఆ స్కీమ్‌లో కొత్తగా చేరేందుకు అవకాశం లేదు. ఇంటర్నేషనల్ ఫండ్ కొత్త సబ్‌స్క్రిప్షన్లు నిలిపివేసినట్లు ఎస్‌బీఐ ప్రకటించింది. అందుకు గల కారణాలను వెల్లడించింది. ఇటీవలి కాలంలో ఈక్విటీల్లో పెట్టుబడులు పెడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రతి నెలా కోట్లాది రూపాయలు మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లో ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఈక్విటీల్లోనూ కొన్ని స్కీమ్స్‌కు మంచి ఆదరణ ఉంటుంది. వాటిల్లో ఇన్వెస్ట్ చేసేందుకు ఎక్కువగా మొగ్గు చూపుతుంటారు. అలాంటి వాటిల్లో ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్‌కు సంబంధించిన పలు స్కీమ్స్ ఉన్నాయని చెప్పవచ్చు. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్ నుంచి ఇంటర్నేషనల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి అలర్ట్. తమ ఏఎంసీ నుంచి వచ్చిన ఇంటర్నేషనల్ ఫండ్స్‌లోని ఓ ఫండ్ కొత్త సబ్‌స్క్రిప్షన్లు నిలిపివేస్తున్నట్లు ఎస్‌బీఐ ప్రకటించింది.

అంటే ఇకపై ఆ ఫండ్‌లో కొత్తగా ఇన్వెస్ట్ చేసేందుకు ఉండదు. ఇప్పటికే సబ్‌స్క్రైబ్ చేసుకున్న వారికి మాత్రమే ఫండ్ నిర్వహణ ఉంటుంది. అదే ఎస్‌బీఐ ఇంటర్నేషనల్ యాక్సెస్ యూఎస్ ఈక్విటీ ఫండ్




ఆఫ్ ఫండ్ ఈ ఫండ్‌లో కొత్త సబ్‌స్క్రిప్షన్లు ఆగిపోయాయి. అందుకు ప్రధాన కారణం ఉంది. ఇప్పటికే ఈ పథకంలో పరిమితి మేర పెట్టుబడులు వచ్చేశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విధించిన ఓవర్సీస్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిట్ దాటకూడదనే ఉద్దేశంతోనే కొత్త సబ్‌స్క్రిప్షన్లు ఆపేసినట్లు ఎస్‌బీఐ తెలిపింది.

ఈ మేరకు తమ యూనిట్ హోల్డర్లకు నోటీసు ద్వారా ఈ విషయాన్ని తెలియజేసినట్లు ఎస్‌బీఐ ఫండ్ హౌస్ తెలిపింది. డిసెంబర్ 27, 2024 నుంచే కొత్త నిబంధనలు అమలులోకి వస్తాయని తెలిపింది. లంప్‌సమ్ పెట్టుబడుల ద్వారా సబ్‌స్క్రిప్షన్లు (అదనపు కొనుగోళ్లు, స్విచ్ ఇన్స్ సహా), ఐడీసీడబ్ల్యూ బదిలీ కోసం సిప్, ఎస్‌టీపీ ద్వారా కొత్త సబ్‌స్క్రిప్షన్లు నిలిపివేయబడతాయని నోటీసులో పేర్కొంది. డిసెంబర్ 26వ తేదీ కట్ ఆఫ్ టైమ్ తర్వాతనే ఈ ఆంక్షలు అమలులోకి వచ్చేస్తాయని గుర్తు చేసింది. బదిలీ వంటి ప్రస్తుత సిస్టమాటిక్ రిజిస్ట్రేషన్లు తదుపరి నోటీసు వచ్చే వరకు పథకం కింద కొనసాగుతాయని పేర్కొంది. అలాగే స్కీమ్ పరిధిలో జరిగే బదిలీలు కొత్త రూల్స్ వర్తించవని తెలిపింది. అలాగే ఇతర షరతులు, నిబంధనలు ఏమీ మారవని స్పష్టం చేసింది.

## ఐఫోన్‌తో క్యాబ్ బుక్ చేస్తే ఎక్కువ ఛార్జీ పడుతుందా?


పెద్ద పెద్ద నగరాలతో పాటు ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ క్యాబ్ సర్వీసులు అందుబాటులోకి వస్తున్నాయి. యాప్ ద్వారా బుక్ చేయగానే నిమిషాల వ్యవధిలో ఉన్న చోటికి వచ్చి పికప్ చేసుకుంటాయి. అయితే, ఇటీవల సోషల్ మీడియా వేదికగా యాప్స్ ఛార్జీలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా ఆండ్రాయిడ్ డివైజ్‌ల కంటే ఐఫోన్‌లోని యాప్స్ ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్నాయని ఫోటోలతో సహా కొందరు పోస్టులు పెడుతున్నారు.

సిటీల్లో ఉండే వారికి క్యాబ్ సర్వీసుల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చాలా కంపెనీలు క్యాబ్ సేవలు అందిస్తున్నాయి. యాప్ ద్వారా బుక్ చేసుకున్న నిమిషాల వ్యవధిలో ఉన్న చోటుకే వచ్చి పికప్ చేసుకుంటాయి. తాము ఎంచుకున్న గమ్య స్థానాలకు చేరుస్తాయి. బుక్ చేసుకునే సమయంలోనే ఎంత ఛార్జీ అవుతుందని చెబుతాయి. బైక్, ఆటో, కార్, మినీ బస్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. దేని ఛార్జీలు దానికే ఉంటాయి. అయితే, కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో ఈ క్యాబ్ ఛార్జీల విషయంపై వినియోగదారులు ఫిర్యాదులు చేస్తున్నారు. ఒక రైడ్ కోసం ఒకేసారి ఆడ్రాయిడ్ ఫోన్, ఐఫోన్‌లో బుక్ చేస్తే వేరు వేరుగా ఛార్జీలు చూపిస్తున్నట్లు ప్రూఫ్స్‌తో సహా పోస్టులు పెడుతున్నారు. యాపిల్ డివైజ్ యూజర్లకు ఎక్కువ ఛార్జీలు వసూలు చేసేలా తమ ప్రైసింగ్ అల్గారిథమ్ తయారు చేశారంటూ ఆరోపిస్తున్నారు.

ఈ విషయంపై టైమ్స్ ఆఫ్ ఇండియా సైతం ఓసారి ప్రయత్నించి చూసింది. చెన్నైలోని మూడు లొకేషన్ల నుంచి ఒకే దూరంలోని గమ్య స్థానాలకు ఐఫోన్, ఆండ్రాయిడ్ డివైజ్‌ల ద్వారా రైడ్స్ కోసం సర్చ్ చేసింది. ప్రతి కేసులో ఆండ్రాయిడ్ కంటే ఐఓఎస్ డివైజుల్లోనే ఎక్కువ ఛార్జీలు చూపించినట్లు తేలిందని టైమ్స్ ఆఫ్ ఇండియా ఓ కథనం ప్రచురించింది. టీఓఐ ప్రకారం.. చెన్నైలోని మడిపక్కమ్ నుంచి ఫోనిక్స్ మాల్ వెలాచరికి ఆండ్రాయిడ్‌లో రూ.195 చూపించగా ఐఫోన్‌లో రూ.260 చూపించినట్లు తెలిపింది. ఇక అవాడీ నుంచి చెన్నై ఎయిర్‌పోర్ట్‌కి ఆండ్రాయిడ్‌లో రూ.961, ఐఫోన్‌లో రూ.1010 చూపించినట్లు పేర్కొంది. ఇక టీ నగర్ నుంచి ఎగ్మోర్ వరకు ఆండ్రాయిడ్‌లో రూ.180, ఐఫోన్‌లో రూ.344 చూపించిందని తెలిపింది.

అయితే, ఇలా కావాలని ఎక్కువ ఛార్జీలు చూపిస్తున్నట్లు ఎలాంటి ఆధారాలు లేవు. మరో రోజున అవే గమ్య స్థానాలకు రైడ్స్ సర్చ్ చేస్తే వేరు వేరు ఛార్జీలు చూపించింది. పైన చెప్పినట్లు సింగిల్ రైడ్స్, తక్కువ దూరం ఉన్న రైడ్స్‌కి అలా జరుగుతున్నట్లు తెలిసింది. అయితే ఈ విషయంపై స్పందించిన ఉబర్ రైడర్ల ఫోన్ల ఆధారంగా ఛార్జీలు వసూలు చేయాలనే పాలసీ ఏమీ లేదని స్పష్టం చేసింది. అయితే ఛార్జీలు అనేవి రైడ్ బుక్ చేసే సమయం, దూరం, రియల్ టైమ్ డిమాండ్ వంటి అంశాలపై ఆధాపడి ఉంటాయని పేర్కొంది. అయితే, ఈ విషయంపై ఓలా నుంచి ఎలాంటి స్పందన రాలేదని టైమ్స్ ఆఫ్ ఇండియా తెలిపింది.

అయితే, యాప్ ఇన్‌స్టాల్ చేసేటప్పుడు వినియోగదారులు సమ్మతి ఇవ్వాల్సిన హార్డ్‌వేర్ డేటాను రైడ్ హెయిలింగ్ యాప్స్ ఎలా యాక్సెస్ చేస్తాయనే దాని నుంచి ఈ అసమానతలు ఉత్పన్నమవుతాయని నిపుణులు చెబుతున్నారు. సెంట్రల్ సర్వర్ వినియోగదారుల పరికరానికి అనుగుణంగా ఛార్జీల అంచనాలను సులభంగా రూపొందించగలదని రైడ్ హెయిలింగ్ ప్లాట్‌ఫామ్ ఫాస్ట్రాక్ ఎండీ సి అంబిగపతి తెలిపారు. డైనమిక్ ప్రైసింగ్ అల్గారిథమ్ అనేది హార్డ్‌వేర్ వివరాల ఆధారంగా కంపెనీలు ఛార్జీలను సర్దుబాటు చేయడం




జరుగుతుందన్నారు. మరోవైపు.. రైడ్ ధరలు ఫోన్ మోడళ్ల మధ్య వ్యత్యాసానికే పరిమితం కాదని, ఇది తరుచూ యాప్స్ ఉపయోగించే వారికి, ఒకే పరికరంలో ఛార్జీలను పదే పదే తనిఖీ చేసే వారికి సైతం వర్తిస్తుందని కేంద్ర ప్రభుత్వ అగ్రిగేటర్ పాలసీ రూపొందించడంలో పాల్గొన్న ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ నిపుణుడు ఒకరు తెలిపారు.

## పన్ను శ్లాబుల్లో మార్పులు..

### స్టాండర్డ్ డిడక్షన్ పెంపు సహా ఏడాదిలో ఎన్నో మార్పులు..



ట్యాక్స్‌పేయర్లు.. ఎప్పటికప్పుడు ఆదాయపు పన్నుకు సంబంధించిన మార్పుల గురించి తెలుసుకుంటూ ఉండాలి. ముఖ్యంగా ట్యాక్స్ రేట్లు, డిడక్షన్స్, ఎగ్జెంప్షన్స్, టీడీఎస్ వంటి వాటిపై అవగాహన ఉంచుకోవాలి. ఐటీఆర్ ఫైలింగ్‌లో ఇవన్నీ కీలకంగా ఉంటాయని చెప్పొచ్చు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వచ్చే సంవత్సరం రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ ఏడాదిలో వచ్చిన మార్పుల్ని కచ్చితంగా తెలుసుకోవాలి. 2024 సంవత్సరం కొద్ది రోజుల్లో ముగుస్తోంది. అయితే ఈ ఏడాదిలో ఎన్నో మార్పులొచ్చాయి. ముఖ్యంగా ఆర్థిక పర నిర్ణయాల్లో ఎక్కువగా మార్పులు గమనించొచ్చు. కొద్ది రోజుల కిందట యూపీఐ మార్పుల గురించి తెలుసుకున్నాం. దీని గురించి ఇక్కడ తెలుసుకోండి. ఇప్పుడు మనం 2024 సంవత్సరంలో వచ్చిన ఆదాయపు పన్ను మార్పుల గురించి చూద్దాం. 2024 బడ్జెట్ సమయంలో వేతన జీవులకు స్వల్ప ఊరటనిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. పాత పన్ను విధానాన్ని అస్సలు టచ్ చేయకుండా.. కొత్త పన్ను వేతనంలో పలు కీలక మార్పులు చేసింది. పన్ను శ్లాబుల్లో మధ్యతరగతికి కాస్త ఊరట కలిగేలా మార్పులు చేసింది. ఇంకా స్టాండర్డ్ డిడక్షన్ కూడా కొత్త పన్ను విధానంలోనే పెంచడం విశేషం. వీటిల్లో చాలా వరకు పన్ను చెల్లింపుదారులు మర్చిపోయే అవకాశం ఉంది. అందుకే 2024లో ఏమేం మారాయో ఒకసారి చూద్దాం. వచ్చే ఏడాది ఐటీ రిటర్న్ ఫైలింగ్ సమయంలో ఇది ఉపయోగపడనుంది.

బడ్జెట్‌లో ప్రతిపాదించిన మార్పుల ప్రకారం.. కొత్త పన్ను విధానంలో పన్ను శ్లాబులు మారాయి. రూ. 3 లక్షల వరకు ఎలాంటి పన్ను లేదు. ఇక గతంలో రూ. 3-6 లక్షలపై 5 శాతం పన్ను ఉండగా.. ఇప్పుడు ఈ ఇన్‌కం బ్రాకెట్‌ను రూ. 3-7 లక్షలకు చేర్చిన సంగతి తెలిసిందే. అంటే ఇక్కడ రూ. 7 లక్షల వరకు ఆదాయంపైనా 5 శాతం పన్నే ఉంటుంది. రూ. 6-9 లక్షల శ్లాబుకు 10 శాతంగా ఉండగా.. దీనిని రూ. 7-10 లక్షలకు సవరించింది. ఇప్పుడు రూ. 10 లక్షల వార్షికాదాయం ఉన్న వారు కూడా 10 శాతం పన్ను పరిధిలోకే రానున్నారు. పాత విధానంలో ఈ మార్పులేం లేవు. రూ. 10-12 లక్షల ఆదాయవర్గానికి 15 శాతం పన్ను ఉంటుంది. 12-15 లక్షల మధ్య ఆదాయం ఉంటే 20 శాతం ట్యాక్స్ చెల్లించాలి. ఆపైన ఉంటే 30 శాతం ట్యాక్స్ పరిధిలోకి వెళ్తారు. స్టాండర్డ్ డిడక్షన్‌ను కొత్త పన్ను విధానంలో రూ. 50 వేల నుంచి ఇప్పుడు రూ. 75 వేలకు పెంచింది. పాత పన్ను విధానంలో అస్సలు మార్చలేదు. ఇక్కడ ఇది రూ. 50 వేలుగానే ఉంది. ఫ్యామిలీ పెన్షనర్లకు రూ. 15 వేల నుంచి రూ. 25 వేలకు పెంచింది ప్రభుత్వం. వ్యవసాయేతర స్థిరాస్తి క్రయవిక్రయ ట్రాన్సాక్షన్స్‌లో వాస్తవ ధర, స్టాంప్ డ్యూటీల్లో ఏది ఎక్కువ ఉంటే దానిని పరిగణనలోకి తీసుకొని ఒక శాతం మూలం వద్ద పన్ను కోత విధించాలని స్పష్టం చేసింది. రూ. 50 లక్షలకు మించి విలువ ఉన్నప్పుడు ఇది వర్తిస్తుంది. ఆదాయపు పన్ను వివాదాలకు సంబంధించినటువంటి పరిష్కారాల కోసం వివాద్ సే విశ్వాస్ స్కీంను 2020లో కేంద్రం తీసుకొచ్చింది. దీనిని కొనసాగింపుగా బడ్జెట్‌లో వివాద్ సే విశ్వాస్ 2.0 ను ప్రభుత్వం ప్రతిపాదించింది. మరోవైపు పాన్ కార్డు దరఖాస్తు, ట్యాక్స్ రిటర్న్ ఫైల్ చేసే సమయంలో ఆధార్ నంబర్, ఎన్‌రోల్‌మెంట్ ఐడీ రెండింట్లో ఏదో ఒకటి సరిపోయేది. ఇక మీదట కేవలం ఆధార్ సంఖ్యను మాత్రమే వినియోగించాలి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన బాండ్లపై వచ్చిన వడ్డీకి మూలం వద్ద పన్ను కోత 10 శాతం వర్తిస్తుంది. కంపెనీ షేర్ల బైబ్యాక్ చేసినప్పుడు ఇప్పటి వరకు సంస్థలకు పన్ను బాధ్యత ఉండేది. ఇప్పుడు మాత్రం ఇది వాటాదారులకు బదిలీ అయిందని గుర్తుంచుకోవాలి. అంటే డివిడెండ్ల తరహాలోనే షేర్ల బైబ్యాక్ సమయంలో కూడా పన్ను వర్తిస్తుంది. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్‌లో కాంట్రాక్టును విక్రయిస్తే .. ఆప్షన్ ప్రీమియంపై సెక్యూరి టీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ 0.0625 శాతం నుంచి 0.1 శాతానికి పెరగనుంది. ఫ్యూచర్స్ ట్రేడింగ్‌పై ఇది 0.02 శాతంగా ఉంది.

**బడ్జెట్‌లో ప్రతిపాదించిన మార్పుల ప్రకారం.. కొత్త పన్ను విధానంలో పన్ను శ్లాబులు మారాయి. రూ. 3 లక్షల వరకు ఎలాంటి పన్ను లేదు. ఇక గతంలో రూ. 3-6 లక్షలపై 5 శాతం పన్ను ఉండగా.. ఇప్పుడు ఈ ఇన్‌కం బ్రాకెట్‌ను రూ. 3-7 లక్షలకు చేర్చిన సంగతి తెలిసిందే. అంటే ఇక్కడ రూ. 7 లక్షల వరకు ఆదాయంపైనా 5 శాతం పన్నే ఉంటుంది. రూ. 6-9 లక్షల శ్లాబుకు 10 శాతంగా ఉండగా.. దీనిని రూ. 7-10 లక్షలకు సవరించింది.**

## విమానం బాడీపై బుల్లెట్ల ఆనవాళ్లు.. కజిక్ ప్రమాదం వెనుక కుట్ర

ప్రయాణికులతో వెళ్తున్న విమానం గాల్లో ఉండగా నియంత్రణ కోల్పోవడంతో నేరుగా భూమిపైకి దూసుకువచ్చింది. ఈ క్రమంలోనే భూమిని తాకగానే పేలిపోవడంతో భారీ ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఈ విమానంలో సిబ్బంది, ప్రయాణికులు సహా మొత్తం 67 మంది ఉన్నారు. ఈ ఘోర ప్రమాదంలో 42 మంది ప్రాణాలు కోల్పోగా.. 25 మంది ప్రాణాలతో బయటపడ్డారు. వారిలో కొందరికి స్వల్ప గాయాలు అయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. 11 ఏళ్ల బాలిక, 16 ఏళ్ల బాలుడు సహా ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అయితే, ఈ ఘటన వెనుక కుట్ర కోణం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

కజకిస్థాన్‌లో అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ప్రయాణికుల విమానం కుప్పకూలిన ఘటన అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 40 మందికి పైగా మృతి చెందగా పలువురు గాయపడ్డారు. ప్రమాద సమయంలో విమానంలో 67 మంది ప్రయాణికులు, ఐదుగురు సిబ్బందితో కలిపి మొత్తం 72 మంది ఉన్నారు. వీరిలో 28 మంది



ప్రాణాలతో బయటపడినట్లు న్యూస్ ఏజెన్సీ రాయిటర్స్ వెల్లడించింది.

అజర్ బైజన్‌లోని బాకు నగరం నుంచి రష్యాలోని గ్రోజ్నికి వెళ్తోన్న విమానం బుధవారం కజికిస్థాన్‌లోని అక్టావ్‌లో కూలిపోయింది. పక్షి ఢీకొనడంతో పైలట్ ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు ప్రయత్నిస్తుండగా ప్రమాదం జరిగిందని రష్యా ఏవియేషన్ చెబుతుండగా.. ప్రమాద దృశ్యాలను చూసిన నెటిజన్లు మాత్రం పలు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. ఆ సమయంలో రష్యా - ఉక్రెయిన్ మధ్య దాడులు జరగడమే అందుకు కారణం. దానిని కీవ్‌కు చెందిన డ్రోన్‌గా భావించడం వల్లే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ కూల్చివేసినట్లు అనుమానిస్తున్నారు. ఉక్రెయిన్ డ్రోన్ దాడులను రష్యా తిప్పికొడుతున్న సమయంలోనే పైలట్ అప్రమత్తమై ఓ కాల్ పంపించారని కొన్ని మీడియా సంస్థల కథనాలు పేర్కొన్నాయి. అలాగే కొన్ని చిత్రాల్లో విమానం బాడీపై బుల్లెట్ ఆనవాళ్లు కనిపించినట్లు వెల్లడించాయి. అయితే, ఈ కథనాలపై కజఖ్‌స్థాన్ డిప్యూటీ ప్రధానిని మీడియా ప్రశ్నించగా కచ్చితమైన సమాధానం రాలేదు.

పక్షి ఢీకొట్టిన తర్వాత అత్యవసర పరిస్థితి తలెత్తడంతో.. విమానాన్ని అక్టావ్‌కు దారి మళ్లించి అత్యవసరంగా ల్యాండింగ్ చేయాలని పైలట్లు భావించారని రష్యా పౌర విమానయాన ప్రాధికార సంస్థ 'రోసావియాత్సియా' తెలిపింది. అత్యవసర ల్యాండింగ్ క్రమంలో విమానం నియంత్రణ కోల్పోయిందని,. అక్టావ్‌కు 3 కిలోమీటర్ల దూరంలో ఏటవాలుగా కిందకు దిగి నేలను బలంగా ఢీకొట్టిందని వెల్లడించింది. దీంతో విమానం ముక్కలై.. మంటలు చెలరేగాయని పేర్కొంది. ఈ ప్రమాదం తాలూకు వీడియోలు సోషల్‌మీడియా వైరల్‌గా మారాయి.

మరోవైపు, ప్రపంచమంతా క్రిస్మస్ పండగని జరుపుకుంటుంటే రష్యా, ఉక్రెయిన్ మాత్రం ఢీ అంటే ఢీ అంటూ దాడులకు పాల్పడ్డాయి. ఉక్రెయిన్‌లోని ప్రధాన విద్యుత్తు కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని 70కిపైగా క్షిపణులు, 100కుపైగా డ్రోన్లతో రష్యా విరుచుకుపడింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్వయంగా ఈ వివరాలను వెల్లడించారు. రష్యా ప్రయోగించిన వాటిలో బాలిస్టిక్ మిసైల్స్ కూడా ఉన్నాయని తెలిపారు. తాము కనీసం 50 క్షిపణులు, పలు డ్రోన్లను కూల్చివేసినట్లు వెల్లడించారు. అటు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉద్దేశపూర్వకంగానే క్రిస్మస్ రోజున తమపై దాడులు జరిపించారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలిదిమీర్ జెలెన్‌స్కీ ఆరోపించారు.

## భారత్ నెత్తిన చైనా మరో బాంబ్..

### టిబెట్ వద్ద ప్రపంచంలోనే అతిపెద్ద హైడ్రోపవర్ డ్యామ్

ప్రపంచలోనే అత్యంత పెద్ద హైడ్రో ప్రాజెక్ట్ చైనాలో ఉంది. యాంగ్జి కియాంగ్ నదిపై నిర్మించిన త్రీ గోర్జెస్ డ్యామ్ వల్ల భూమికి భారీ ముప్పు ఉందని, ఇది భూమిని ప్రభావితం చేస్తోందని ఇటీవల ఓ అధ్యయనం వెల్లడించింది. దీని వల్ల భూభ్రమణ వేగం తగ్గిపోయిందని తెలిపింది. ఇక, ఈ ప్రాజెక్ట్ కారణంగా జీవారణం కూడా దెబ్బతింది. ఈ క్రమంలో చైనా దీనికి మూడు రెట్ల సామర్థ్యంతో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతోంది.

సరిహద్దుల్లో పాకిస్థాన్ కంటే చైనా రూపంలోనే పెను ప్రమాదం పొంచి ఉంది. ఓవైపు వివాదాలను పరిష్కరించుకుందామని చెబుతూనే.. ఇంకోవైపు కొత్త సమస్యలను సృష్టిస్తోంది. తాజాగా, జలవిద్యుత్ కోసం ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్ నిర్మాణానికి డ్రాగన్ ఆమోదం తెలిపింది. సరిహద్దుల్లోని టిబెట్‌లో యార్లంగ్ జంగ్పో నది (బహ్మపుత్ర) సామర్థ్యాన్ని అలాగే ప్రత్యేకమైన ఇంజనీరింగ్ సవాళ్లను అందిస్తుంది. ఇంజినీరింగ్ ఖర్చులతో సహా నిర్మాణ వ్యయం త్రీ గోర్జెస్ డ్యామ్ (254.2 బిలియన్ యువాన్లు (%వి%34.83 బిలియన్లు)కు కంటే నాలుగు రెట్లు అధికంగా ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు.

అయితే, ఈ ప్రాజెక్ట్ వల్ల టిబెట్ పీఠభూమిలోని పర్యావరణంతో పాటు ఎంతమంది ప్రజలు ప్రభావితవుతారనేది మాత్రం అధికారికంగా వెల్లడించలేదు. కానీ చైనా అధికారుల ప్రకారం.. చైనా జలవిద్యుత్ సామర్థ్యంలో మూడింట ఒక వంతు మాత్రమే ఉండే టిబెట్‌లోని ప్రాజెక్టులు...పర్యావరణంపై లేదా దిగువకు నదీ ప్రవాహాలపై పెద్ద ప్రభావం ఉండదు. అయినప్పటికీ, భారత్, బంగ్లాదేశ్‌లు మాత్రం ఈ డ్యామ్ గురించి ఆందోళన లేవనెత్తుతాయి. ఈ ప్రాజెక్ట్ స్థానిక జీవావరణాన్ని మాత్రమే కాకుండా బ్రహ్మపుత్ర



దిగువ భాగంలో ఈ ప్రాజెక్ట్ నిర్మించనున్నట్లు అక్కడి మీడియా కథనాలు ప్రచురించాయి. ఈ ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 300 బిలియన్ కిలోవాట్ అవర్స్ అని 2020లో చైనాకు చెందిన పవర్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ అంచనావేసింది. ప్రస్తుతం అతి పెద్ద డ్యామ్ త్రీగోర్జెస్ సామర్థ్యం కంటే (88.2 బిలియన్ కిలోవాట్ అవర్స్) మూడు రెట్లు అధికం.

చైనా ఉమ్మడి లక్ష్యాలు, ఉద్దీపన పరిశ్రమలైన ఇంజినీరింగ్, టిబెట్‌లో ఉద్యోగ కల్పనలో ఈ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషించనుందని చైనా అధికారిక వార్త ఏజెన్సీ జున్హువా నివేదించింది. యార్లంగ్ జంగ్పో నది కేవలం 50 కిలోమీటర్ల తక్కువ పరిధిలోనే 2000 మీటర్ల ఎత్తు నుంచి మైదానంలోకి ప్రవేశిస్తుంది. ఇది భారీ ఎత్తున జలవిద్యుత్ నది ప్రవాహం, గమనాన్ని కూడా మార్చే అవకాశం ఉంది. ఇప్పటికే దీనికి ఎగువ ప్రాంతంలో చైనా జలవిద్యుత్ ప్రాజెక్ట్‌లు నిర్మించింది. టిబెట్‌లో జన్మించిన బ్రహ్మపుత్ర నది.. భారత్‌లోకి అసోం ద్వారా ప్రవేశించి.. తర్వాత బంగ్లాదేశ్ మీదుగా బంగాళాఖాతంలో కలుస్తుంది. ఈశాన్య రాష్ట్రాలకు అత్యంత కీలకమైన ఈ నదీ జలాల ప్రవాహం, పంపిణీ వంటి అంశాలపై సమాచార మార్పిడి కోసం భారత్-చైనాల మధ్య ఒప్పందం ఉంది. అసోం దుఃఖదాయినిగా గుర్తింపు పొందిన బ్రహ్మపుత్రకు వర్షాకాలంలో విపరీతమైన వరదలు వస్తుంటాయి. అసోం, బంగ్లాదేశ్‌లో అపార నష్టం వాటిల్లుతుంది. ఒకవేళ, ఈ ప్రాజెక్ట్ పూర్తయితే భారత్‌కు ఇబ్బందికర పరిస్థితి నెలకుంటుంది.

## సిరియాలో హింసాత్మక ఘర్షణలు..



సిరియా మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్ పాలనలో వేలాది మంది ఖైదీలకు మరణశిక్ష విధించిన ఓ అధికారిని ప్రస్తుత ప్రభుత్వం అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించింది. ఈక్రమంలోనే పెద్ద ఎత్తున ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఓవైపు బలగాలు కాల్పులు జరుపుతుంటే మరోవైపు సాయుధులు ఎదురు కాల్పులు జరపారు. ఈ ఘటనలో మొత్తం 17 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇటీవలే తిరుగుబాటుదారులు సిరియాను వారి అధీనంలోకి తీసుకోగా.. అధ్యక్షుడు బషల్ అల్ అసద్ అక్కడి నుంచి రష్యాకు పారిపోయారు. ఇక అప్పటి నుంచి కొత్త ప్రభుత్వమే సిరియాను పాలిస్తోంది. అన్ని గొడవలు తగ్గి దేశం శాంతియుతంగా నడుస్తుందనుకుంటే.. పలు చోట్ల హింసాత్మక ఘటనలు ఇంకా చెలరేగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా మాజీ అధ్యక్షుడు అసద్ పాలనలో వేలాది మంది ఖైదీలకు అన్యాయంగా మరణశిక్ష విధించిన ఓ అధికారిని అరెస్ట్ చేసేందుకు కొత్త ప్రభుత్వంలోని బలగాలు వెళ్లాయి. ఈక్రమంలోనే రెండు వర్గాల మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మొత్తం 17 మంది చనిపోగా.. 10 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి.

**అవసరం లేకపోయినా మరణ శిక్షలు విధిస్తూ.. అమాయక ప్రజల ప్రాణాలు తీసిన ఆ అధికారిని అరెస్ట్ చేయాలని అల్ జోలానీ ప్రభుత్వం బలగాలకు సూచించింది. దీంతో వాళ్లు సదరు అధికారిని అరెస్ట్ చేసేందుకు టార్టస్ ప్రావిన్సులో ఉన్న అతడి ఇంటికి వెళ్లారు. ఈక్రమంలోనే రెండు వర్గాల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకున్నారు.**


అసద్ దేశం విడిచి పారిపోయిన తర్వాత నుంచి దేశాధ్యక్ష పదవిని అబు మహ్మద్ అల్ జోలానీ చేజిక్కించుకున్నారు. ఈ ఘటనలో సిరియా ప్రజలు అంతా పండుగ చేసుకున్నారు. 50 ఏళ్లుగా కుటుంబ నియంత పాలను చూశామని.. ఇప్పుడు స్వేచ్ఛగా బతకొచ్చు అనుకుంటూ కలలు కన్నారు. ఆ దిశగానే అల్ జోలానీ ప్రభుత్వం కూడా అడుగులు వేసింది. కానీ తాజాగా జరిగిన ఓ ఘటనలో మరోసారి హింస చెలరేగింది. ముఖ్యంగా అసద్ పాలన సమయంలో సైనిక న్యాయ విభాగం డైరెక్టర్, ఫీల్డ్‌కోర్ట్ చీఫ్‌గా మహమ్మద్ కంజో హాసన్ బాధ్యతలు నిర్వహించారు.

అయితే మహమ్మద్ కంజో హాసన్ అన్యాయంగా అనేక మంది ఖైదీలకు మరణశిక్షలు విధించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అవసరం లేకపోయినా మరణ శిక్షలు విధిస్తూ.. అమాయక ప్రజల ప్రాణాలు తీసిన ఆ అధికారిని అరెస్ట్ చేయాలని అల్ జోలానీ ప్రభుత్వం బలగాలకు సూచించింది. దీంతో వాళ్లు సదరు అధికారిని అరెస్ట్ చేసేందుకు టార్టస్ ప్రావిన్సులో ఉన్న అతడి ఇంటికి వెళ్లారు. ఈక్రమంలోనే రెండు వర్గాల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకున్నారు.

దీంతో కొత్త ప్రభుత్వంలోని మొత్తం 14 మంది జనరల్ సెక్యూరిటీ అధికారులు ప్రాణాలు కోల్పోయారు. అలాగే ముగ్గురు సాయుధులు కూడా మృతి చెందారు. అంతేకాకుండా మరో 10 మంది తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ విషయాన్ని సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమాన్ రైట్స్ సంస్థ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. ఇదిలా ఉండగా.. అసద్ పాలన సమయంలో చివరి 13 ఏళ్లలోనే మొత్తం 5 లక్షలకు పైగా ఖైదీలకు మరణ శిక్షలు విధించారు. దీన్ని చూస్తుంటేనే అసద్ పాలనలో ఎన్ని దుర్మార్గాలు జరిగాయో, ప్రజలపై ఎంత కఠినంగా వ్యవహరించారో అర్థం అవుతుంది.

# త్వరలో ఆఫ్రికాకు రాజమౌళి అక్కడే కీలక సన్నివేశాల చిత్రీకరణ

మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాపై ఆసక్తికరమైన అప్‌డేట్స్ వచ్చాయి. మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా రాజమౌళి స్వయంగా ఈ సినిమా గురించి కొన్ని విషయాలు వెల్లడించారు. కేవలం కొన్ని ప్రెస్ మీట్‌లు లేదా అప్‌డేట్స్ ద్వారా సినిమా కథాంశాన్ని పూర్తిగా



వివరించలేమని రాజమౌళి స్పష్టం చేశారు. సినిమా గురించి అప్పటికప్పుడు ఏది అప్‌డేట్ ఇవ్వాలో అదే ఇస్తామని తెలిపారు. దక్షిణాఫ్రికాలో ఇటీవల జరిగిన అల్లర్ల కారణంగా అక్కడ ప్లాన్ చేసిన షూటింగ్ వాయిదా పడింది. సెప్టెంబర్ రెండో వారంలో సౌత్ ఆఫ్రికాలో షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. సౌత్ ఆఫ్రికా షెడ్యూల్ ఆలస్యం కావడంతో, ఈ మధ్య హైదరాబాద్‌లోనే హీరోయిన్‌తో కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేశారు. ప్రస్తుతం షూటింగ్స్ నిలిచిపోయిన నేపథ్యంలో సౌత్ ఆఫ్రికా షెడ్యూల్ కోసం బిజీగా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో మునిగి పోయారు రాజమౌళి. ఈ క్రమంలో బాడీ ట్రాన్స్ఫర్మేషన్ మీద మహేష్ ఫోకస్ పెట్టాడు. ఈ సినిమా మహేష్ బాబు కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని, రాజమౌళి స్థాయికి తగ్గట్టుగా భారీ బడ్జెట్‌తో, గ్రాండ్ విజువల్స్‌తో తెరకెక్కుతుందని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబుతో పాటు- పృథ్వీ రాజ్ సుకుమారన్ తో పాటు- ప్రియాంక చోప్రా కీలక పాత్రలలో నటిస్తున్నారు.

# బర్త్‌డేకు విశ్వంభర టీజర్ విడుదల... ఆసక్తితో అభిమానులు



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. అందులో విశ్వంభర భారీ బడ్జెట్ తో వస్తోంది. వశిష్ట డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాను సోషియో ఫాంటసీ థ్రిల్లర్ గా తీసుకొస్తున్నారు. జెట్ స్పీడ్ తో షూటింగ్ జరుగుతోంది. త్వరలోనే రిలీజ్ కాబోతున్న ఈ సినిమా నుంచి భారీ అప్డేట్ రాబోతోంది. మూవీ టీజర్ ను ఇప్పటికే కట్ చేసినట్టు- తెలుస్తోంది. ఆగస్టు 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా టీజర్‌ను రిలీజ్ చేస్తున్నట్టు- తెలుస్తోంది. త్వరలోనే రిలీజ్ డేట్ ను ప్రకటించబోతున్నారు. ఇప్పటికే ఆర్ ఆర్ కూడా కంప్లీట్ అయిపోయిందంట. గతంలో వచ్చిన ఫస్ట్ గ్లింప్స్ పై కొన్ని విమర్శలు వచ్చాయి. వీఎఫ్ ఎక్స్ వీక్ గా ఉందనే ప్రచారం జరిగింది. అందుకే ఈసారి ఎలాంటి విమర్శలకు తావు లేకుండా చూస్తున్నారంట.

వశిష్ట అన్నిరకాల జాగ్రత్తలు తీసుకున్న తర్వాతనే మెగా ఫ్యాన్స్ మెచ్చే విధంగా టీజర్‌ను కట్ చేయించినట్టు తెలుస్తోంది. చిరంజీవి కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో వస్తున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది. త్రిష, అషికా రంగనాథ్ హీరోయిన్లుగా చేస్తున్నారు. కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ సినిమాలో చిరంజీవి పాత కాలం నాటికి వెళ్లే సీన్స్ కూడా ఉంటయాంటున్నారు. వింటేజ్ చిరు లుక్ గురించి ఇప్పటికే చర్చ జరుగుతోంది. కాబట్టి చిరంజీవి లుక్ ఈ సినిమాలో మరింత ఇం-టె-స్ట్ ను పెంచే అవకాశాలు ఉన్నాయి. ఈ టీజర్ తో మెగా ఫ్యాన్స్ ను సంతృప్తి పరిచేసి మూవీపై భారీగా అంచనాలు పెంచాలని చూస్తున్నారు. సెప్టెంబర్ లోనే మూవీ రిలీజ్ అవుతుందనే టాక్ మొన్నటి వరకు నడిచింది. కానీ ఇప్పుడు అక్టోబర్ కు షిఫ్ట్ అయిందనే వాదనలు వినిపిస్తున్నాయి.



# క్షమించండి...

నటి బిపాసా బసుపై మృణాల్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపడంతో ఆమె క్షమాపణలు కోరారు. పాత ఇంటర్వ్యూలో బిపాసాను కండలు తిరిగిన మగవాడిలా ఉందంటూ చేసిన కామెంట్స్‌పై మృణాల్ స్పందిస్తూ, తాను టీనేజ్‌లో తెలివితక్కువగా మాట్లాడినందుకు చింతిస్తున్నానని తెలిపారు. బాడీ షేమింగ్ ఉద్దేశం తనకు లేదని, అందం అన్ని రూపాల్లో ఉంటుందని ఆమె పేర్కొన్నారు. బిపాసా కూడా పరోక్షంగా స్పందిస్తూ మహిళలు దృఢంగా ఉండాలని కౌంటర్ ఇచ్చారు.

మృణాల్ ఠాకూర్ పాత వీడియో ఒకటి గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. అందులో నటి బిపాసా బసును ఉద్దేశించి ఆమె షాకింగ్ కామెంట్స్ చేశారు. బిపాసా కండలు తిరిగిన మగవాడిలా ఉంటుందంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారడంతో, నెట్టింట మృణాల్ ను విపరీతంగా ట్రోల్ చేశారు. దీనిపై ఎట్టకేలకు మృణాల్ స్పందించారు. క్షమాపణలు చెబుతూ ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టారు. "నేను 19 ఏళ్ల టీనేజర్‌గా ఉన్నప్పుడు చాలా తెలివితక్కువ మాటలు మాట్లాడాను. సరదాగా అన్న మాటలు ఇప్పుడు ఇంతమందిని బాధపెడతాయనేది నాకు ఎప్పుడూ అర్థం కాలేదు. జరిగిన దానికి నేను తీవ్రంగా చింతిస్తున్నాను. క్షమించండి. ఎవరినీ బాడీ షేమింగ్ చేయాలనేది నా ఉద్దేశ్యం కాదు. ఇంటర్వ్యూలో సరదాగా మాట్లాడిన మాటలు ఇంత దూరం వెళ్తాయని తెలియదు. నేను అలా మాట్లాడకుండా ఉండాల్సిందని ఇప్పుడు అనుకుంటున్నాను. కాలక్రమేణా, అందం అన్ని రూపాల్లో వస్తుందని నేను అర్థం చేసుకున్నాను. అది నిజంగా ఎంతో విలువైనది" అని మృణాల్ ఠాకూర్ పేర్కొన్నారు. మృణాల్ ఠాకూర్ కెరీర్ ప్రారంభంలో ఒక టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. బిపాసా బసు కంటే తాను చాలా అందంగా ఉంటానని పేర్కొన్నారు. బిపాసా కండలు తిరిగిన పురుషుడిలా కనిపిస్తారని, అలాంటి అమ్మాయిలను ఎవరైనా పెళ్లి చేసుకోవాలని అనుకుంటారా అన్నారు. ఆమెతో పోలిస్తే తాను బెటర్ గా ఉన్నానని కామెంట్ చేశారు. ఆ వీడియో ఇప్పుడు వైరల్ కావడంతో పలువురు బాలీవుడ్ సెలబ్రిటీలు, బిపాసా అభిమానులు మృణాల్ మాటలను తప్పుబడుతూ పోస్టులు పెట్టారు.

మృణాల్ వీడియోపై బిపాసా బసు కూడా పరోక్షంగా స్పందించారు. స్త్రీలు బలంగా దృఢంగా ఉండాలని, మహిళలు కండలు పెంచాలని పోస్ట్ పెట్టారు. కండలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంచడానికి హెల్ప్ అవుతాయన్నారు. అమ్మాయిలు శారీరకంగా బలంగా కనిపించ కూడదనే పాతకాలపు ఆలోచనల నుంచి బయటకు రావాలంటూ మృణాల్‌కు కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలోనే మృణాల్ ఠాకూర్ క్షమాపణలు చెబుతూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు.

# త్వరలోనే కొత్త సినిమా

చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ సరికొత్త రికార్డులు సృష్టిస్తుంటే.. కింగ్ నాగార్జున మాత్రం గట్టి కంబ్యాక్ కోసం కష్టపడుతున్నారు. 2022లో వచ్చిన బంగార్రాజు తర్వాత నాగ్ పెద్దగా హిట్ చూడలేదు. బ్రహ్మాస్త్ర హిట్ అయినప్పటికీ అది రణబీర్, అమితాబ్ బచ్చన్ ఖాతాలోకి చేరిపోయింది. ఆ తర్వాత వచ్చిన ది గోస్ట్ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టగా.. నా సామి రంగా పర్లేదనిపరచింది. కింగ్ హీరోగా కాస్త బ్రేక్ ఇచ్చి.. సపోర్టింగ్ అండ్ స్పెషల్



రోల్స్‌కు షిఫ్టయ్యారు. నాగార్జున ఇటీ-వలే ధనుష్ 'కుబేర'తో ప్రేక్షకుల్ని అలరించారు. ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ'తో థియేటర్లలో సందడి చేస్తున్నారు. ఈ సినిమాలో నాగ్ విలన్‌గా నటించారు. అయితే కింగ్ కొత్త సినిమా విషయంలో మాత్రం క్లారిటీ- రావడం లేదు. కానీ ఇప్పటికే నాగ్ కొత్త సినిమాపై గట్టిగా కసరత్తులు చేస్తున్నారు. ఈసారి ఆయన తమిళ దర్శకుడితో మైల్‌స్టోన్ మూవీ చేయబోతున్నట్టు-గా తెలుస్తోంది. 'రా.కార్తీక్' దర్శకత్వంలో నాగార్జున సినిమా చేయబో తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను 'కింగ్ 100' వర్కింగ్ -టైటిల్‌తో మొదలు పెట్టబోతున్నారు. తాజా అప్డేట్ ప్రకారం.. ఈ చిత్రాన్ని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 29న ప్రకటించనున్నట్లు సమాచారం. దీనికోసం ఇప్పటికే ఓ లుక్‌ను కూడా సిద్ధం చేసినట్లు- తెలుస్తోంది. అన్నపూర్ణ స్టూడియోను ప్రారంభించి 50 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌ను నాగ్ తమ సంస్థలోనే స్వయంగా నిర్మించనున్నారట. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటు-న్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలుకానుందని సమాచారం.

# రామయాణంలో నాది హనుమత్ పాత్ర చిలిపిగా, అల్లరిగా ఉంటుందన్న సన్నీ డియోల్



బాలీవుడ్ నుంచి మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో ఒకటి 'రామాయణ' దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రం 45కి పైగా భాషల్లో విడుదల కాబోతుంది. ఇక ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటించబోతుండగా.. సాయిపల్లవి సీత పాత్రలో నటిస్తుంది. రావణుడిగా కన్నడ స్టార్ హీరో యష్. హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవి దూబే తదితరులు నటించబోతున్నారు. అయితే ఈ సినిమాలో తన పాత్రకు సంబంధించి తాజాగా ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు నటుడు సన్నీడియోల్. ఈ చిత్రంలో హనుమంతుడి పాత్ర పోషిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ రోల్ చాలా సరదాగా అల్లరిగా ఉండడంతో పాటు- ఉత్సహాంగా ఉంటుందని సన్నీ తెలిపాడు. నా పాత్రకు సంబంధించి త్వరలోనే షూటింగ్ ప్రారంభంకానుంది. ఇలాంటి పాత్రలు చాలా సవాలుతో కూడుకున్నవని అందులో పూర్తిగా లీనమై నటించాలని సన్నీ అభిప్రాయపడ్డారు. ప్రేక్షకులకు ఒక గొప్ప సినిమాటిక్ అనుభూతిని పంచడానికి చిత్రబృందం నిరంతరం శ్రమిస్తోందని ఆయన తెలిపారు. హాలీవుడ్ సినిమాల స్థాయికి ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమాను రూపొందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రామాయణం లాంటి మహాకావ్యాన్ని ఎన్నిసార్లు తెరకెక్కించినా కొత్తగానే ఉంటుందని, ఈ సినిమాతో ప్రపంచమంతా రామాయణం గొప్పతనాన్ని మరోసారి తెలుసుకుంటుందని సన్నీ డియోల్ ధీమా వ్యక్తం చేశారు.

# పూజాను వెంటాడుతున్న బ్యాడ్‌లక్



ఒకప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలిగిన పూజా హెగ్డే, ప్రస్తుతం సరైన హిట్ కోసం కష్టాలు పడుతున్నారు. 'అల వైకుంఠపురములో' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆమె నటించిన చాలా సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయాయి. దీంతో ఆమెకు బ్యాడ్ లక్ వెంటాడుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి.అల వైకుంఠపురములో' తర్వాత పూజా నటించిన సినిమాలు వరుసగా నిరాశ పరిచాయి. అఖిల్‌తో చేసిన 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్', ప్రభాస్‌తో చేసిన 'రాధే శ్యామ్', విజయ్‌తో చేసిన 'బీస్ట్', రామ్ చరణ్‌తో చేసిన 'ఆచార్య' సినిమాలు బాక్సాఫీస్ వద్ద చతికిలపడ్డాయి. తెలుగులోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఆమెకు కలిసి రాలేదు. 'సర్కస్' , దేవా, 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' చిత్రాలు కూడా విమర్శకుల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రతికూల స్పందన పొందాయి. అంతేకాకుండా, తమిళ నటుడు సూర్యతో చేసిన 'రెట్రో' కూడా నిరాశనే మిగిల్చింది. తాజాగా, ఆమె స్పెషల్ సాంగ్ చేసిన 'కూలీ' చిత్రం కూడా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఈ సినిమాలో 'మోనికా' పాటలో ఆమె డ్యాన్స్ అందరినీ మెప్పించినప్పటికీ, సినిమాలో ఆ పాట ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడంతో ప్రేక్షకులు నిరాశపడ్డారు. దీనిపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ కూడా జరిగింది. ఈ వరుస పరాజయాలు పూజా హెగ్డే కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తిరిగి ఫామ్‌లోకి రావడానికి ఆమెకు ఒక పెద్ద హిట్ ఎంత అవసరమో ఈ పరాజయాలు స్పష్టం చేస్తున్నాయి. ఆమె చేతిలో విజయ్ జన నాయగన్ సినిమా ఒక్కటే ఉంది. మరి భవిష్యత్తులో ఆమె లక్ ఎలా ఉంటుందో చూడాలి.

# 'అమ్మ' తొలి మహిళా ప్రెసిడెంట్‌గా

సినీ పరిశ్రమ అంటేనే మగాధిపత్యంగా భావిస్తారు. ఇక్కడ ఎవరు ఎదగాలన్నా.. పాతాళానికి తొక్కేయాలన్నా మగాళ్లదే నిర్ణయమని అంటుంటారు. ఇలాంటి ఇండస్ట్రీలో మహిళల పరిస్థితిపై ఎంతోమంది తమ గళాన్ని విప్పుతూనే ఉంటారు. సినిమాల్లో ఛాన్సులు కావాలంటే కమిట్‌మెంట్లు ఇవ్వాల్సిందేనని, అందుకు ఒప్పుకోకపోతే ఇండస్ట్రీకే దూరం కావాల్సి వస్తుందని గతంలో చాలామంది హీరోయిన్లు సైతం బహిరంగ కామెంట్లు చేసిన ఘటనలు ఉన్నాయి. అలాంటి పరిస్థితులున్న సినీ ఇండస్ట్రీలో ఓ మూవీ అసోసియేషన్‌కి మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికైందంటే నమ్మగలమా.. పైగా లైంగిక ఆరోపణలతో పరువు పోగొట్టుకున్న అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అధ్యక్షురాలిగా ఓ మహిళ ఎన్నిక అయ్యారంటే నమ్మడం మరీ కష్టం. కానీ ఆ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించింది బోల్డ్ బ్యూటీ శ్వేతా మీనన్ మూడు దశ్శాబ్దాల 'అమ్మ' చరిత్రలో ప్రెసిడెంట్‌గా ఎన్నికైన తొలి నటిగా రికార్డు క్రియేట్ చేశారామె.

ఉత్కంఠభరితంగా సాగిన 'అమ్మ' ప్రెసిడెంట్ ఎన్నికల్లో తన ప్రత్యర్థి దేవన్‌పై శ్వేతా మీనన్ ఘన విజయం సాధించారు. ఇందుకు సంబంధించి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొచ్చిలో ఓటింగ్ జరగ్గా ఫలితాలను సాయంత్రమే వెల్లడించారు. ఈ అసోసియేషన్‌లో 506 మంది సభ్యులకు ఓటు హక్కు ఉండగా 298 మంది మాత్రమే ఓటుహక్కు వినియోగించుకున్నారు. కొందరు ప్రముఖ నటులు ఈ ఓటింగ్‌కి దూరంగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో శ్వేతా మీనన్ గెలిచారని ప్రకటించగానే అక్కడ హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. దీంతో 'అమ్మ' ప్రెసిడెంట్‌గా ఎన్నికైన తొలి నటిగా ఆమె రికార్డు నెలకొల్పారు. 'అమ్మ'కు వైస్ ప్రెసిడెంట్‌గా లక్ష్మీ ప్రియ, జాయింట్ సెక్రటరీగా కుక్కు పరమేశ్వరన్, జనరల్ సెక్రటరీగా అన్సిబా హాసన్ ఎన్నికయ్యారు.

మలయాళ సినీ ఇండస్ట్రీపై గతంలో ఎన్నో ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోను మలయాళ సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసేందుకు కేరళ ప్రభుత్వం 2019లో జస్టిస్ హేమ నేతృత్వంలో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. అయితే ఈ కమిటీ పూర్తిస్థాయిలో విచారణ జరిపి సంచలన నివేదిక తయారుచేసింది. మలయాళ ఇండస్ట్రీలో మహిళలు కాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని జస్టిస్ హేమ కమిటీ నివేదిక స్పష్టం చేసింది. సినిమా పనులు మొదలుకాక ముందే లైంగిక వేధింపులకు పాల్పడుతు న్నట్లు అనేక మంది బాధితులు ఆరోపించి నట్లు వెల్లడించింది. దీంతో 'అమ్మ' అధ్యక్షుడిగా ఉన్న మోహన్‌లాల్‌తో పాటు కార్యవర్గం అంతా మూకుమ్మడి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలోనే 2027లో జరగాల్సిన ఎన్నికలు ఇప్పుడే నిర్వహించారు.

వివాదాస్పదన నటిగా గుర్తింపు పొందిన ఆమె గెలుస్తుందని ఎవరూ అనుకోలేదు. పైగా ఎన్నికలకు కొద్దిరోజుల ముందే ఆమెపై పోలీస్ కేస్ నమోదైంది. అయితే అన్ని అవరోధాలు దాటుకుని 'అమ్మ'కు తొలి మహిళా అధ్యక్షురాలిగా ఆమె గెలవడం ఓ చరిత్రగానే చెబుతున్నారు. ఎంజీ సోమన్, మోహన్‌లాల్, మమ్ముట్టి వంటి అగ్ర హీరోలు అధ్యక్షులుగా పనిచేసిన 'అమ్మ'కు ఇప్పుడు ఓ నటి ప్రెసిడెంట్ కావడంతో మలయాళ ఇండస్ట్రీలో చాలా మార్పులు చోటుచేసుకునే అవకాశాలున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,